# తొలి అక్షరం

తెలుగు దిన పత్రిక

చైర్మెన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 01 సంచిక - 297 పేజీలు - 6 మంగళవారం 17 సెప్టెంబర్ 2024



## విలేకరులు కావలెను

తొలి అక్షరం తెలుగు దిన పత్రిక

వినూత్నంగా వెలువడుతూ, విశేష ప్రజాధరణ పొందుతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రికకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో విలేకరులు కావలెను.ఆసక్తి గల అభ్యర్థులు తమ బయోడేటాను tholiaksharam@gmail.comకి మెయిల్ చేయగలరు. సీనియర్లకు పాధ్రాన్యం, కొత్తవారికి కూడా అవకాశం,నియామకాలు జరుగుతున్నాయి వెంటనే సంప్రదించండి.


## నమో భారత్ ర్యాపిడ్ రైళ్ల ప్రారంభం

● గుజరాత్‌లో ప్రారంభించిన ప్రధాని మోడీ



**తొలి అక్షరం/అహ్మదాబాద్,సెప్టెంబర్16:** తక్కువ దూరంలో ఉన్న నగరాల మధ్య ప్రయాణ మార్గాన్ని మరింత సులభతరం చేసేందుకు 'నమో భారత్ ర్యాపిడ్ రైళ్ల ను కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టింది. గుజరాత్‌లోని భుజ్-అహ్మదాబాద్‌ల మధ్య తొలి రైలును ప్రధాని మోదీ ప్రారంభించారు. అయితే, వీటిలో ఛార్జీలు తక్కువని రైల్వే అధికారులు పేర్కొన్నారు. ఈ మార్గంలో ప్రయాణించే ఏసీ, నాన్-ఏసీ బస్సుల కంటే నమో భారత్ ర్యాపిడ్ రైలు టికెట్ ధరలే తక్కువని స్పష్టం చేసింది. 'భుజ్ నుంచి గాంధీ ధామ్ ఏసీ బస్సు టికెట్ ధర రూ.140 కాగా నాన్-ఏసీ బస్సు రూ.110గా ఉంది. వీటితో పోలిస్తే వందే మెట్రో ఏసీ రైలు టికెట్ ధర రూ.75 మాత్రమే. భుజ్ నుంచి గాంధీధామ్‌కు బస్సు ప్రయాణానికి రెండు గంటలు పడితే నమో భారత్ ర్యాపిడ్ రైల్లో కేవలం 55 నిమిషాల్లోనే చేరుకోవచ్చు' అని రైల్వే అధికారులు పేర్కొన్నారు.

## మీ ఫామ్‌హౌజుల్లో జిల్లేళ్లు మొలిపిస్తా...

● పదేళ్లపాటు తెలంగాణ తల్లి విగ్రహం ఎందుకు పెట్టలే

● సచివాలయం ముందు కెసిఆర్ విగ్రహం పెట్టాలని చూశారు

● రాజీవ్ లేకుంటే దేశంలో ఐటి ఎక్కడుండేది

● పదేళ్లపాటు కుటుంబ పాలన చేసి..గాంధీలపై విమర్శలా

● రాజీవ్ విగ్రహాన్ని తొలగించే దమ్ముందా

● రాజీవ్ విగ్రహావిష్కరణ సభలో కెసిఆర్ కుటుంబపై సిఎం రేవంత్ ఫైర్



**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్16:** తెలంగాణ సచివాలయం ఎదుట సీఎం రేవంత్ రెడ్డి రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ నేతలను ఉద్దేశించి సుదీర్ఘంగా విమర్శలు చేశారు. తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ అని.. రాష్ట్రాన్ని కాపాడేది కూడా తామే అని రేవంత్ చెప్పారు. రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తే.. దాన్ని తీసేస్తామని బీఆర్ఎస్ నేతలు అనడంపై రేవంత్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేళ్లుగా తెలంగాణ తల్లి విగ్రహం పెట్టకుండా పామ్‌హౌజ్‌లు, ప్రగతిభవన్‌లు, కమిషన్ల కోసం కాళేశ్వరం

వివరాలు 2లో

## 40వేల మెగావాట్ల గ్రీన్ పవర్ ఉత్పత్తి లక్ష్యం

● 2035 నాటికి చేరుకోవాలన్న పట్టుదల

● గ్రీన్ పవర్ పెట్టుబడిదారుల సభలో భట్టి




**తొలి అక్షరం/గాంధీనగర్,సెప్టెంబర్16:** తెలంగాణ రాష్ట్రం 2035 నాటికి 40,000 మెగావాట్ల గ్రీన్ పవర్‌ను ఉత్పత్తి చేయాలన్న లక్ష్యంతో ముందుకెళ్తోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. సోలార్ పవర్‌తో నిరంతర విద్యుత్ లక్ష్యంగా పనిచేస్తున్నామని అన్నారు. అలాగే రైతులకు సోలార్ పవర్ ద్వారా అందించే కార్యక్రమం చేపట్టామని అన్నారు. గుజరాత్ రాష్ట్రం గాంధీనగర్‌లోని మహాత్మా మందిర్ కన్వెన్షన్ అండ్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో ప్రధాని నరేంద్రమోదీ అధ్యక్షతన ప్రారంభమైన నాలుగో ప్రపంచ గ్రీన్ పవర్ పెట్టుబడిదారుల సభలో భట్టి పాల్గొని ప్రసంగించారు. రాష్ట్రంలో గ్రీన్ పవర్ ఉత్పత్తికి ఉన్న మార్గాలు.. రాష్ట్ర ప్రభుత్వ విధానాలను వివరించారు. రాబోయే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ) సిటీ, ఫోర్త్ సిటీ, మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్‌ను ముందుకు తీసుకెళ్లాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తున్నట్లు డిప్యూటీ సీఎం భట్టి తెలిపారు. ఇంటెలిజెన్స్ సిటీ, ఫ్యూచర్ సిటీ సుస్థిర సాంకేతికత చుట్టూ రాష్ట్రాభివృద్ధి కేంద్రీకృతమై ఉంది. కీలక పారిశ్రామిక కారిడార్లను అనుసంధానం చేయడానికి ప్రాంతీయ రింగ్ రోడ్డు, మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్‌ను ముందుకు తీసుకెళ్లనున్నట్టు చెప్పారు. రాష్ట్రంలో రెండు ప్రధాన హైడ్రో ప్రాజెక్టులు ఉన్నాయని, ఇక్కడ పంప్డ్ స్టోరేజ్ ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేపట్టడానికి ఇంకా అవకాశాలు ఉన్నాయని తెలిపారు. సోలార్ రంగంలో పెట్టుబడులు పెట్టడానికి ఆసక్తి చూపే వారంతా హైదరాబాద్‌కు రావాలని డిప్యూటీ సీఎం కోరారు.

## తెలంగాణ తల్లి విగ్రహాలకు నేడు పాలాభిషేకం

- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ పిలుపు



**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్16:** సచివాలయం ముందు తెలంగాణ తల్లి విగ్రహం స్థానంలో రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించడానికి వ్యతిరేకంగా నేడు రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ తల్లి విగ్రహాలకు పాలాభిషేకాలు చేయాలని బీఆర్ఎస్ పార్టీ నిర్ణయించింది. తెలంగాణలోని అన్ని నియోజకవర్గాల్లో తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేయాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రజలకు పిలుపునిచ్చారు. తెలంగాణ తల్లి కోసం కేటాయించిన స్థానంలో కేవలం రాజకీయ దురుద్దేశంతో రాజీవ్ గాంధీ విగ్రహాన్ని పెట్టి, తెలంగాణ తల్లిని అవమాన పరిచిన రేవంత్ రెడ్డి వైఖరిని ప్రతి ఒక్కరు ఖండించాలన్నారు. తెలంగాణ ప్రజల మనోభావాలను దెబ్బతీసిన కాంగ్రెస్ పార్టీకి, రేవంత్ రెడ్డికి తెలంగాణ ప్రజలు బుద్ధి చెబుతారు. తెలంగాణ అస్తిత్వంతో పెట్టుకున్నోళ్లెవరూ రాజకీయాల్లో బతికి బట్టకట్టలేరన్న విషయం రేవంత్ రెడ్డి గుర్తుంచుకోవాలని బీఆర్ఎస్ పార్టీ పేర్కొంది.

## మజ్లిస్‌కు భయపడే విమోచనపై వెనకడుగు

● కాంగ్రెస్ తీరుపై మండిపడ్డ బండి సంజయ్



**తొలి అక్షరం/కరీంనగర్,సెప్టెంబర్16:** మజ్లిస్‌కు భయపడి కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ విమోచనను జరపడం లేదని కేంద్ర మంత్రి బండిసంజయ్ ఆరోపించారు. కెసిఆర్ తరహాలోనే రేంవత్ ప్రభుత్వం సాగుతోందన్నారు. తెలంగాణ ఉద్యమం అంటే మజ్లిస్‌కు వ్యతిరేకమా అని అన్నారు. అసలు రజాకార్ల పార్టీయే మజ్లిస్ అని అన్నారు. కరీంనగర్ జిల్లాలో పర్యటించిన కేంద్ర మంత్రి బండిసంజయ్ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గణెశిష్ నిమజ్జనం ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి.. హిందువుల పండుగులకే ఆంక్షలు, బంధనలు ఎందుకు అని ప్రశ్నించారు. సెప్టెంబరు 17వ తేదీన నరేంద్ర మోడి పుట్టినరోజు దేశవ్యాప్తంగా సేవా కార్యక్రమాలలో జరుపుకోవాలన్నారు. సెప్టెంబరు 17న తెలంగాణ విమోచన దినోత్సవం.. తెలంగాణకి స్వాతంత్య్రం వచ్చినరోజు అన్నారు. రజాకార్ల అరచకాలని మనం ఎప్పుడూ మరిచిపోలేం.. అధికారంలో ఉన్నప్పుడు బీఆర్ఎస్.. ఇప్పుడు కాంగ్రెస్ కూడా తెలంగాణ విమోచన దినోత్సవం జరుపడం లేదని విమర్శించారు. ఎంఐఎం పార్టీకి బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు భయపడి సెప్టెంబర్ 17ని జరపడం లేదన్నారు. వీరుల బలిదానాలని, త్యాగాలని బీఆర్ఎస్, కాంగ్రెస్ మరిచిపోతున్నాయని బండి సంజయ్ అన్నారు. ఇక, అసదుద్దీన్ ఓవైసీ పేదల గొంతుక ఎలా అవుతాడని రేవంత్ రెడ్డిని కేంద్రమంత్రి బండి సంజయ్ ప్రశ్నించారు. ఎవరికి సేవ చేసాడు, ఓవైసీ కాలేజీని హైడ్రా ఎప్పుడు కూల్చుతుంది అని అడిగారు. ఎవరూ అధికారంలో ఉంటే వారి సంకలోకి వచ్చి కొమ్ముకాసే పార్టీ ఎంఐఎం.. మేమంతా సర్దార్ పటేల్ వారసులం.. మా ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఆగష్టు 15 లాగా తెలంగాణ విమోచన దినోత్సవం అధికారికంగా జరుపుతామని ఆయన అన్నారు. మొన్నటిదాక హైడ్రా లొల్లి, ఇప్పుడు విగ్రహాల లొల్లి.. ఆరు గ్యారంటీల అమలు నుంచి దృష్టి మరల్చడానికే ఈ విగ్రహాల లొల్లి అని మండిపడ్డారు. ఓటుకు నోటు కేసు బీఆర్ఎస్ చేతిలో ఉంది.. ఫోన్ ట్యాపింగ్ కేసు కాంగ్రెస్ చేతిలో ఉంది.. అందుకే లోపాయకారి ఒప్పందం చేసుకున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా పరిపాలన దినోత్సవం అంటే ఒప్పుకోం.. తెలంగాణ విమోచన దినోత్సవం అనడానికి కాంగ్రెస్ కి భయమెందుకు అని బండి సంజయ్ మండిపడ్డారు.

## అన్నా హజారే పట్ల బాధగా ఉంది

కేజ్రీవాల్ తీరును ఉటంకిస్తూ కిరణ్ రిజిజు పోస్ట్



**తొలి అక్షరం/న్యూఢిల్లీ, సెప్టెంబర్ 16 :** ప్రముఖ సామాజిక కార్యకర్త, అవినీతి వ్యతిరేక ఉద్యమ నేత అన్నా హజారే పట్ల బాధగా ఉందని కేంద్రమంత్రి కిరణ్ రిజిజు వ్యాఖ్యానించారు. దిల్లీ సీఎంగా అరవింద్ కేజ్రీవాల్ రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించిన నేపథ్యంలో మంత్రి ఎక్స్ వేదికగా స్పందించారు. అన్నాహజా విషయంలో చింతిస్తున్నాం. ఆయన కంటే కూడా దిల్లీ ప్రజలకే ఎక్కువ నష్టం జరిగింది. కొంతవరకు ఆ ప్రభావం దేశ ప్రజలపై కూడా ఉంది. అలాగే అరాచకం, అవినీతి.. ధర్మాలుగా

వివరాలు 2లో

## తెలంగాణలో విద్యావ్యవస్థ రోజురోజుకు పతనం

● సంక్షేమ హాస్టళ్లలో సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

● సీఎం రేవంత్ రెడ్డికి హరీశ్‌రావు బహిరంగ లేఖ


2లో

## నేడు, రేపు మద్యం దుకాణాల బంద్

**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్16:** మందుబాబులకు చేదువార్త. సెప్టెంబర్ 17, 18 తేదీల్లో వైన్స్ బంద్ చెయ్యాలని సీపీ ఆనంద్ ఉత్తర్వులు జారీ చేసారు. గణెళిశ్ నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా, శాంతి భద్రతలకు విఘాతం కలగకూడదనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. మంగళవారం ఉదయం 6 గంటల నుంచి బుధవారం సాయంత్రం 6 గంటల వరకు హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగరాల పరిధిలో అన్ని రకాల మద్యం షాపులను(వైన్స్, కల్లు దుకాణాలు, బార్లు, బార్ అండ్ రెస్టారెంట్లు) మూసేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఆదేశాలను ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. ఇందుకోసం స్టేషన్ హౌజ్ ఆఫీసర్లు, లా అండ్ ఆర్డర్ పోలీస్ స్టేషన్‌ల అదనపు ఇన్‌స్పెక్టర్‌లకు అధికారం ఇవ్వనున్నారు. అయితే స్టార్ హోటల్ బార్‌లు, రిజిస్టర్ క్లబ్‌లకు ఈ ఆదేశాలు వర్తించవని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

## ఆంధ్రా, తెలంగాణ పేరుతో రాజకీయాలు

### - అలాంటి వారి కుట్రలు భగ్నం చేస్తాం: దానం

**తొలి అక్షరం/తిరుమల,సెప్టెంబర్16:** ఆంధ్రా, తెలంగాణ అంటూ చేసే కుట్రలను భగ్నం చేస్తామని ఎమ్మెల్యే దానం నాగేందర్ అన్నారు. జీహెచ్ఎంసీ ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు భారాసకు తగిన బుద్ధి చెప్తారని ఎమ్మెల్యే దానం నాగేందర్ అన్నారు. తిరుమల శ్రీవారిని వీఐపీ ప్రారంభ విరామ దర్శన సమయంలో ఆయన దర్శించుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. తెలంగాణలో మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన అరెకపూడి గాంధీపై విమర్శలు చేసిన కౌశిక్ రెడ్డికి ప్రజలు బుద్ధి చెప్తారన్నారు. ఇప్పటికైనా కౌశిక్‌రెడ్డి ఎమ్మెల్యేగా ప్రజా సమస్యలపై ఆలోచించాలని హితవు పలికారు. హైదరాబాద్ నగరంలోని చెరువుల్లో కబ్జాకు గురైన భూములను రక్షించేందుకు తెలంగాణ ప్రభుత్వం హైడ్రాను తీసుకొచ్చినట్లు దానం నాగేందర్ తెలిపారు. రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కోసమే సీఎం రేవంత్ రెడ్డి ఈ వ్యవస్థను తీసుకొచ్చారన్నారు. అన్యాక్రాంతమైన ప్రాంతాల్లో నివాసం ఉన్న వారికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని హైకోర్టు తీర్పు ఇచ్చిందన్నారు. రేవంత్‌రెడ్డి పాలనలో రాష్ట్రం అభివృద్ధి చెందాలని ఆయన ఆకాంక్షించారు.

## అక్టోబర్‌లో అర్హులందరికీ రేషన్ కార్డులు

### - విధివిధానాలు ఖరారు చేస్తున్న కేబినేట్ కమిటీ

### - వివరాలు వెల్లడించిన మంత్రి ఉత్తమ్ కుమార్




**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్16:** రేషన్ కార్డులు, హెల్త్ కార్డులపై తెలంగాణ ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది.అక్టోబర్‌లో అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్, హెల్త్ కార్డులు మంజూరు చేస్తామని ప్రకటించింది. సోమవారం కేబినెట్ సబ్ కమిటీ భేటీ జరిగింది. అనంతరం మంత్రి ఉత్తమ్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కేబినెట్ సబ్ కమిటీ భేటీలో చర్చించిన విషయాలను మీడియాకు వెల్లడించారు.కొత్త రేషన్ కార్డు విధివిధానాలు రూపొందిస్తున్నామని మంత్రి ఉత్తమ్ చెప్పారు. తెల్ల రేషన్ కార్డు అర్హులు ఎవరనేదానిపై వచ్చే భేటీలో నిర్ణయిస్తామన్నారు. ఇతర రాష్ట్రాల్లో రేషన్ కార్డులు ఎలా ఇస్తున్నారనేదానిపై అధ్యయనం చేస్తున్నామని తెలిపారు. రేషన్ కార్డుల నిబంధనలు ఎలా ఉండాలని పార్టీలకు లేఖ రాశామన్నారు.. కొంత మంది ప్రజాప్రతినిధులు విలువైన సూచనలు చేశారు. వచ్చిన సూచనలన్నీ సమావేశంలో చర్చించామని తెలిపారు. రాష్ట్రంలో దాదాపు 90 లక్షల రేషన్ కార్డులు ఉన్నాయన్నారు. అందరికి ఆరు కిలోల బియ్యం ఉచితంగా ఇస్తామన్నారు. గత ప్రభుత్వం 49 వేల రేషన్ కార్డులు మాత్రమే ఇచ్చింది..అవి కూడా బై ఎలక్షన్ వచ్చిన నియోజకవర్గాల్లోనే రేషన్ కార్డులు ఇచ్చారు. బీఆర్ఎస్ రాష్ట్రమంతా ఏ నాడు రేషన్ కార్డులు ఇవ్వలేదు . మేం పారదర్శకంగా రేషన్ కార్డులు జారీ చేస్తాం. సెప్టెంబర్ 21 నమరోసారి కేబినెట్ సబ్ కమిటీ భేటీ ఉంటుంది. ఈ నెలాఖరులోగా కేబినెట్ కమిటి రిపోర్ట్ ఇస్తుంది. అక్టోబర్ లో అర్హులైన అందరికీ కొత్త రేషన్ కార్డులు ఇస్తామని మంత్రులు వెల్లడించారు.

## వీధి కుక్కల దాడిలో 30 గొర్రెలు మృతి

**తొలి అక్షరం/రంగారెడ్డి, సెప్టెంబర్ 16:** రంగారెడ్డి జిల్లా కొందుర్గు మండలంలో దారుణం జరిగింది. వీధి కుక్కల దాడిలో 30 గొర్రెలు మృతి చెందగా..చాలా గొర్రెలు గాయపడ్డాయి. మండల కేంద్రంలో ఎల్లంపల్లి శ్రీశైలం అనే రైతు గత కొన్ని సంవత్సరాల నుంచి గొర్రెల పెంపకంతో జీవనం కొనసాగిస్తున్నాడు. ఎప్పటిలాగే గొర్రెలను మేత కోసం తీసుకెళ్లి తిరిగి వచ్చిన తర్వాత కొట్టంలో ఉంచి ఇంటికి వెళ్లాడు. అయితే రాత్రి సమయంలో కుక్కలు గొర్రెల మందలోకి చొరబడి సుమారు 30 గొర్రెలపై దాడి చేసి చంపేశాయి. తెల్లారుజామున గొర్రెలను కుక్కలు లాక్కొని తీసుకెళ్లడాన్ని గమనించిన రైతు శ్రీశైలం వాటి నుంచి విడిపించేందుకు ప్రయత్నం చేసినా ఫలితం లేకుండా పోయింది. అప్పటికే చాలా గొర్రెలపై కుక్కలు దాడి చేశాయి.

## మీ ఫామ్‌హౌజుల్లో జిల్లేళ్లు మొలిపిస్తా...

(మొదటి పేజీ తరువాయి)

ప్రాజెక్టులు కట్టుకున్నారని మండిపడ్డారు. అలాంటి వారు ఇవాళ తెలంగాణ తల్లి గురించి మాట్లాడడం సిగ్గుచేటని అన్నారు. ఆ గాడిదలకు బుద్ధి లేదు.. రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ముట్టి చూడండి బిడ్డా.. ఎవడు వస్తాడో రండి.. నేను చూస్తా. రాజీవ్ గాంధీ విగ్రహం సాక్షిగా నేను ప్రతిజ్ఞ చేస్తున్నా. తెలంగాణ తల్లి విగ్రహాన్ని దేశం అబ్బురపడే రీతిలో మేం ప్రతిష్ఠ చేస్తాం. డిసెంబర్9న తెలంగాణ ప్రకటన వచ్చిన రోజుకు గుర్తుగా సచివాలయంలో ప్రతిష్టామని అన్నారు. అలాగే కొండా లక్ష్మణ్ బాపూజీ లాంటి మహనీయులకి విలువ ఇవ్వని సన్నాసి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్. కేసీఆర్, ఆయన కొడుకు కెటిఆర్ తెగించి దోచుకున్నారు. ఆ కాలకేయ ముఠా, మిడతల దండు నుంచి తెలంగాణను కాపాడుకుందాం అని రేవంత్ సంచలనంగా విమర్శలు చేశారు. కేసీఆర్, కేటీఆర్, బీఆర్ఎస్ నేతలు లక్ష్యంగా రేవంత్ రెడ్డి తీవ్రంగా, ఘాటుగా వ్యాఖ్యలు చేశారు. ట్విటర్ పిట్ట అయిన కేటీఆర్ కు కంప్యూటర్ తెచ్చిందే రాజీవ్ గాంధీ కదా. లేకపోతే గుంటూరులో ఇడ్లీ, వడ అమ్ముకునే వాడు. కేటీఆర్ ఐటీ శాఖ మంత్రి అయ్యాడు అంటే అది రాజీవ్‌గాంధీ చలవే. పదవులు, ప్రాణత్యాగం అంటే గాంధీ కుటుంబం మాత్రమే గుర్తుకు వస్తుంది. కేటీఆర్ అయ్య ముఖ్యమంత్రి.. కేసీఆర్ కొడుకు మంత్రి.. అల్లుడు హరీశ్ రావు ఇరిగేషన్ మంత్రి, ఒకరు రాజ్యసభ, మరొకరు ఎమ్మెల్సీ. ఇలా కటుఉంబ పాలన చేసిన వారు గాంధీ కుటుంబ పాలన గురించా మాట్లాడడం సిగ్గుచేటని అన్నారు. కేసీఆర్ వేల ఎకరాల్లో ఫామ్ హౌస్ కట్టిండు. అలాంటిది తెలంగాణ తల్లి విగ్రహం పెట్టడానికి పదేళ్లు సరిపోలేదా? మీ ఫామ్ హౌస్‌లలో జిల్లేడు మొలిపిస్తా.. అలాగే తెలంగాణ తల్లి విగ్రహాన్ని సచివాలయం లోపల పెట్టిస్తున్నం అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వార్నింగ్ ఇచ్చారు. అలాగే చాకలి ఐలమ్మ పేరుతో మహిళా యూనివర్సిటీ, సురవరం ప్రతాపరెడ్డి పేరుతో తెలుగు వర్సిటీకి పేరు పెట్టుకోబోతున్నామని అన్నారు. ఐదేళ్లు మహిళకు మంత్రి వర్గంలో చోటు ఇవ్వని సన్నాసులకు మహిళా అభివృద్ధి గురించి ఏం తెలుస్తోందని తీవ్ర ఆరోపణలు చేశారు. రాజీవ్ గాంధీ తెచ్చిన కంప్యూటర్ పరిజ్ఞానంతోనే అమెరికా వెళ్లి జాబ్ చేశావు.. ఐటీ మంత్రి అయ్యావ్, లేకపోతే కేటీఆర్ మంత్రి దరిద్రం ఉండేది కాదు అని విమర్శించారు. లేకపోతే గుంటూరులో చాయ్, టిఫిన్స్ అమ్ముకుంటూ ఉండేవాడివి.. సిద్దిపేటలో ఛాయ్ అమ్ముకుంటూ ఉండేటోడివి అంటూ ఎద్దేవా చేశారు. ఎంత బలుపు మాటలు.. అధికారం



పోయిన మదం తగ్గలేదని కేటీఆర్ పై ధ్వజమెత్తారు. త్యాగాలు అంటే నెహ్రూ, ఇందిరమ్మ, రాజీవ్ కుటుంబాలవేనని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. గాడిదలకు ఏం తెలుసు గంధపు చెక్కల వాసన అని దుయ్యబట్టారు. మీ ఫామ్ హౌజ్‌లలో జిలలెళ్లు మొలిపిస్తానని చురకలు అంటించారు. రాజీవ్ గాంధీ విగ్రహం సాక్షిగా కాంగ్రెస్ కార్యకర్తలకు చెబుతున్నా.. వెయ్యి ఎకరాల్లో తండ్రి ఫామ్ హౌజ్ కట్టించుకున్నాడు.. కొడుకు వంద ఎకరాల్లో జన్వాడలో ఫామ్ హౌజ్ కట్టించుకున్నాడని అన్నారు. సొంత విగ్రహం పెట్టుకునేందుకు సెక్రటేరియట్ ముందు స్థలాన్ని పెట్టుకున్నాడు అని తెలిపారు. 'ఎవడొస్తాడో రండిరా.. టైమ్ చెప్పండి.. ఎవడు వస్తాడో చూస్తా.. తెలంగాణ ఇచ్చింది మేము.. తెలంగాణ తెచ్చింది మేము? సెక్రటేరియట్‌లో తెలంగాణ తల్లి విగ్రహం పెట్టేది మేము..' అని అన్నారు. బీఆర్ఎస్ ఏర్పాటుకు స్థలాన్ని ఇచ్చిన కొండా లక్ష్మణ్ బాపూజీ చనిపోతే కేసీఆర్ కుటుంబం ఒక్కరు కూడా హాజరు కాలేదని సీఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు. కేసీఆర్‌కు రెగ్యులర్‌గా షాక్ ట్రీట్మెంట్ జరుగుతుంది.. అర్థం కావడానికి కొంత సమయం పడుతుందని విమర్శించారు. కాలకేయ ముఠా గ్రామాల మీద పడుతుంది.. కొంతమంది మిడతల దండును మన ప్రజల మీదకు ఉసి గొల్పుతున్నరు.. కాంగ్రెస్ కార్యకర్తలు ఆ మిడతల దండును తరిమికొట్టాలని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. దేశ ప్రజల కోసమే రాజీవ్ గాంధీ ప్రధాని పదవి చేపట్టారని, ప్రజలకు 18 ఏళ్లకే ఓటు హక్కు కల్పించారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. రాష్ట్రానికి గ్రామాలే పట్టుకొమ్మలని మహాత్మా గాంధీ అన్నారు. గాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్యాన్ని సాకారం చేసిన నేత రాజీవ్ గాంధీ. 72,73వ రాజ్యాంగ సవరణ ద్వారా నేరుగా గ్రామాలకు నిధులు కేటాయించారు. ఆడబిడ్డలకు రాజ్యాధికారం ఇచ్చారు. ఐటీ రంగాన్ని దేశానికి పరిచయం చేశారు త్యాగం అంటే ఏంటో ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత తనపై ఉంది. రూ.వేల కోట్ల సంపదను దేశం కోసం త్యాగం చేసిన నాయకుడు, స్వాతంత్య్రం కోసం జైలుకు వెళ్లిన వ్యక్తి, స్వాతంత్య్రం తర్వాత దేశాన్ని ఐక్యంగా ఉంచిన నేత నెహ్రూ. ఆయన కట్టిన ప్రాజెక్టులు ఇప్పటికీ ఆయన పనితనానికి సజీవ సాక్ష్యాలుగా ఉన్నాయి. నెహ్రూ అధికారంలో ఉన్నప్పుడు ఇందిరా గాంధీ ఏ బాధ్యతా తీసుకోలేదు. కొందరు మాత్రం తండ్రి అధికారాన్ని అడ్డం పెట్టుకొని మంత్రి పదువులు పొందుతున్నారు. బ్యాంకులను ప్రభుత్వపరం చేసి పేదలకు ఇందిరా గాంధీ మంచి చేశారు. లక్షల ఎకరాల భూములను పేదలకు పంచి పెట్టింది ఇందిరా గాంధీ కాదా? దేశంలో రిజర్వేషన్లు తెచ్చింది కాంగ్రెస్ పార్టీ కాదా?'అని అన్నారు. రాజీవ్ గాంధీ తర్వాత సోనియా గాంధీ, రాహుల్ గాంధీ ఏ పదవీ తీసుకోలేదు. పదవి త్యాగం అంటే వాళ్లవి. తెలంగాణ బిడ్డ పీవీని ప్రధానిని చేసింది సోనియా గాంధీ కాదా?గాంధీ కుటుంబం గురించి కేసీఆర్ కుటుంబానికి తెలుసా? అడ్డగోలుగా మాట్లాడితే చూస్తూ ఊరుకుంటామనుకున్నారా?గత పాలకులు సచివాలయం ముందు తెలంగాణ తల్లి విగ్రహం పెడదామనుకున్నారట. పదేళ్లలో ఎందుకు పెట్టలేదు?'అని సీఎం ప్రశ్నించారు. డిసెంబర్ 9న సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, మంత్రులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, సీతక్క, కొండా సురేఖ,దామోదర రాజనర్సింహ, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. పలువురు ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రభుత్వ సలహాదారులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఇన్‌ఛార్జి దీపా దాస్‌మున్షీ, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ తదితరులు హాజరయ్యారు. ఆగస్ట్ 20న రాజీవ్‌గాంధీ జయంతి రోజున సోనియా గాంధీ, రాహుల్ గాంధీతో విగ్రహాన్ని ఆవిష్కరింప జేయాలని ప్రభుత్వం భావించింది. కానీ.. కొన్ని కారణాల వల్ల వాయిదా పడింది. సచివాలయానికి ఎదురుగా రాజీవ్ గాంధీ విగ్రహం పెట్టడాన్ని బీఆర్ఎస్ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నది. ఆ స్థలంలో తెలంగాణ తల్లి విగ్రహం పెట్టాలని గత ప్రభుత్వం భావించింది. అయితే, తెలంగాణ తల్లి విగ్రహం ఉండాల్సింది సెక్రటేరియట్ బయట కాదని సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికే స్పష్టం చేశారు. సచివాలయం లోపల ప్రధాన ద్వారం ఎదురుగా తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటుకు ఇటీవలి భూమి పూజ కూడా చేశారు. డిసెంబర్ 9వ తేదీన తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరిస్తామని ప్రకటించారు. ఒకవైపు దేశానికి ప్రధానులుగా పనిచేసిన ఇందిరా గాంధీ, పీవీ విగ్రహాలు వరుసగా ఉండటంతో రాజీవ్ గాంధీ విగ్రహాన్ని అటు అమరవీరుల చిహ్నం, సెక్రటేరియెట్ మధ్యలో ఏర్పాటు చేస్తున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు.

## ప్రపంచ ఫార్మా బ్రాండ్‌గా హైదరాబాద్

### - జీనోమ్ వ్యాలీలో ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు



**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్16:** హైదరాబాద్ బ్రాండ్‌ను ప్రపంచంలోనే ఒక ఫార్మా కంపెనీల బ్రాండ్‌గా తీర్చిదిద్దుతామని ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. జినోమ్ వ్యాలీలోని పరిశ్రమల ప్రతినిధులతో ఆయన ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. 30,40 ఏళ్లుగా కృషి చేస్తున్న ఫార్మా పరిశ్రమలకు మరింత ప్రోత్సాహం, సకల వసతులు కల్పిస్తూ మరిన్ని పెట్టుబడులు వచ్చే విధంగా సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో కృషి చేస్తున్నామని చెప్పారు. సోమవారం లారస్ ల్యాబ్స్, కర్క ల్యాబ్స్ సుమారు 300 ఎకరాల్లో రూ.2వేల కోట్లతో వందల మందికి ఉపాధి కల్పించే విధంగా పరిశ్రమలను ప్రారంభించాయన్నారు. ప్రపంచ ఫార్మా దృష్టిని ఆకర్షించేందుకు జినోమ్ వ్యాలీని ప్రపంచస్థాయి ప్రమాణాలతో తీర్చిదిద్దుతున్నామని చెప్పారు. ఫార్మా రంగంలో పెట్టుబడులకు స్వర్గధామంలా తయారు చేసి ఉపాధి అవకాశాలు, రాష్ట్ర అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. అందుకే, ఫార్మా కంపెనీల దిగ్గజాలతో మరిన్ని పెట్టుబడులు రాబట్టే విషయమై చర్చించామన్నారు. ఈ సమావేశంలో టీజీఐఐసీ ఛైర్మన్ నిర్మలా జయప్రకాశ్‌రెడ్డి, ఎండీ విష్ణువర్ధన్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ గౌతమ్ పోట్రు, పలు ఫార్మా కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఖైరతాబాద్ గణేశుడి నిమజ్జనానికి ఏర్పాట్లు

**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్16:** ఖైరతాబాద్ గణేశుడి నిమజ్జనానికి సన్నాహాలు చేస్తున్నారు. ఖైరతాబాద్ వినాయకుడి దగ్గర కర్ర తొలగింపు పనులు ప్రారంభమయ్యాయి. మహాగణపతి దగ్గరకు శోభాయాత్ర ట్రక్కు చేరుకుంది. బడా గణేష్ దగ్గరకు భక్తులకు అనుమతి నిరాకరించడంతో పాటు నాలుగు వైపులా బారికేడ్లనే పోలీసులు ఏర్పాటు చేశారు. దర్శనం నిలిపివేత విషయం తెలియక బడా గణేశుడి దగ్గరకు భారీగా భక్తులు తరలివచ్చారు. అనుమతి లేకపోవడంతో భక్తులు నిరాశగా వెనుతిరుగుతున్నారు. క్రేన్ నంబర్ 4 దగ్గర ఖైరతాబాద్ మహాగణపతి నిమజ్జనం జరుగనుంది. ట్యాంక్‌బండ్ దగ్గర గణేష్ నిమజ్జన కార్యక్రమాలు జరుగుతున్నాయి. హుస్సేన్‌సాగర్ చుట్టూ 31 భారీ క్రేన్లను అధికారులు ఏర్పాటు చేశారు. ఎన్‌టిఆర్ మార్గ్, పీపుల్స్ ప్లాజా, జలవిహార్, బేబీ వాటర్ పాండ్ల వద్ద క్రేన్లను ఏర్పాటు చేశారు.



## అన్నా హజారే పట్ల బాధగా ఉంది

(మొదటి పేజీ తరువాయి)

మారతాయని మేం ఎన్నడూ అనుకోలేదు‘ అని రిజిజు పోస్టు పెట్టారు. హజారే గతంలో మీడియాతో మట్లాడిన వీడియోను కూడా జోడించారు. ‘రాజకీయాల్లో చేరొద్దని నేను కేజ్రీవాల్ కు సూచించాను. సామాజిక సేవలోనే విజయం ఉంటుందని చెప్పాను. కానీ ఆయన నా మాట వినలేదు. ఢిల్లీ మద్యం పాలసీకి సంబంధించిన కేసులో కేజ్రీవాల్‌ను అరెస్టు చేయడం బాధగా ఉంది. ఒకప్పుడు అవినీతిపై పోరాటంలో నా సహచరుడు.. ఇప్పుడు అవినీతి కేసులోనే అరెస్టు కావడం విడ్డూరంగా ఉంది. ’జన్‌లోక్‌పాల్’ రాజకీయ ప్రత్యామ్నాయం విఫలం కావ డం దురదృష్టకరం. రాజకీయ ఆకాంక్షల వల్లే అవినీతి వ్యతిరేక ఉద్యమం నాశనమైంది‘ అని కేజ్రీవాల్ అరెస్టు, మద్యపాలసీ గురించి ఆయన వ్యాఖ్యలు చేశారు. మద్యం కుంభకోణం కేసులో అరెస్టయిన కేజ్రీవాల్ ఇటీవలే రెగ్యులర్ బెయిల్‌పై బయటకు వచ్చిన సంగతి తెలిసిందే. ఇంతలోనే సీఎం పదవికి రాజీనామా చేస్తున్నట్లు ఆదివారం సంచలన ప్రకటన చేశారు. ప్రజలు తనకు క్లీన్ సర్టిఫికెట్ ఇచ్చేంత వరకూ ముఖ్యమంత్రి పదవిలో ఉండబోనని స్పష్టం చేశారు. రెండు రోజుల తర్వాత దిగిపోయి.. మధ్యంతర ఎన్నికలకు వెళ్లి ప్రజల్లో తన విశ్వసనీయతను పరీక్షించుకుంటానని ప్రకటించారు. దీంతో ఎన్నికలు జరిగేవరకు కొత్త ముఖ్యమంత్రిగా ఎవరు ఎంపికవుతారనే దానిపై ఆసక్తి నెలకొంది.

## తెలంగాణలో విద్యావ్యవస్థ రోజురోజుకు పతనం



**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్16:** తెలంగాణలో విద్యావ్యవస్థ రోజురోజుకు పతనమవుతుందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ హాస్టళ్లలో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్క రించాలని కోరుతూ సీఎం రేవంత్ రెడ్డికి హరీశ్‌రావు బహిరంగ లేఖ రాశారు. దేశ భవిష్యత్తు తరగతి గదిలోనే నిర్మితమ వుతుందన్న మాటలకు అత్యంత ప్రాధాన్యమిచ్చిన కేసీఆర్ రాష్ట్రంలో విద్యావ్యవస్థ బలోపేతానికి అనేక చర్యలు తీసుకున్నారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేశారు. పేద, మధ్య తరగతి విద్యార్థులు బాగా చదివి ఉన్నత లక్ష్యాలు చేరుకోవాలనే ఆలోచనతో పెద్ద సంఖ్యలో గురుకులాలను ఏర్పాటు చేశారు. ఇం దుకోసం పెద్ద మొత్తంలో నిధులు కేటాయించి ఆరోగ్యకరమైన వాతావరణంలో నాణ్యమైన విద్యను అందించారు. కానీ 9 నెలల మీ పాలన వల్ల ప్రభుత్వ విద్యావ్యవస్థ పతనావస్థకుచేరుకున్నది. పురుగులు లేని భోజనం కోసం, పాము కాట్లు, ఎలుక కాట్లు లేని వసతి కోసం, కనీస సౌకర్యాల కల్పన కోసం తరగతి గదుల్లో ఉండాల్సిన విద్యార్థులు రో÷–లడెక్కి నిరసనలు తెలియజేస్తున్నారు. ఒకవైపు టీచర్లు లేని కారణంగా బడులు మూతబడుతుంటే, మరోవైపు ప్రభుత్వ బడుల మీద విశ్వాసం సన్నగిల్లడంతో డ్రాపౌట్స్ పెరిగిపోతున్నాయి. మీ ప్రభుత్వ లెక్కలే ఈ వాస్తవాలను చెబుతున్నాయి. ఈ విద్యా సంవత్సరంలో ఒక్క విద్యార్థి లేని పాఠశాలలు 1864 ఉంటే, 30లోపు విద్యార్థులున్న పాఠశాలలు 9,447 ఉన్నాయి. వందలోపు విద్యార్థులు మాత్రమే ఉన్న పాఠశాలలు 9,609. అంటే మీ 9 నెలల మీ పాలనలో మొత్తం 26,287 ప్రభుత్వ పాఠశాలలకు గాను దాదాపు 20వేల పాఠశాలల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది. క గురుకులాల పరిస్థితి మరింత అధ్వాన్నంగా మారింది. కేసీఆర్ గారి పాలనలో ఎవరెస్ట్ శిఖరమంత ఖ్యాతి గడించిన గురుకులాలు మీ పాలనలో సమస్యలకు నిలయాలుగా మారాయి. గురుకులాల దుస్థితి గురించి వార్తలు నిత్యకృత్యమైనా మీ ప్రభుత్వానికి పట్టింపులేదు. బిఆర్ఎస్ ప్రభుత్వం తొమ్మిదేండ్లలో కృషి చేసి పటిష్టపరిచిన గురుకులాలను మీ ప్రభుత్వం 9 నెలల్లోనే ధ్వంసం చేసింది. సంక్షేమ హాస్టళ్లను, సంక్షోభ హాస్టళ్లుగా మార్చింది. పరిశుభ్రత లోపించి మురుగు, చెత్త చెదారంతో నిండి కంపు కొడుతున్నాయి. పాఠశాల నుంచి కళాశాల వరకు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ఇలా ఏ హాస్టల్ చూసినా దుర్భర పరిస్థితులే ఉన్నాయి. కుక్కకాటు, పాముకాటు, ఎలుక కాట్లతో విద్యార్థులు ఆసుపత్రుల పాలవుతున్నారు. ప్రతి రోజూ ఫుడ్ పాయిజన్ కేసులు నమోదవుతున్నాయి. ఈ విద్యాసంవత్సరంలో ఇప్పటి వరకు 715 మందికి పైగా విద్యార్థులు ఆస్పత్రుల పాలు కాగా, 40పైగా మంది ప్రాణాలు కోల్పోయారు. అత్యంత బాధాకరమైన విషయం ఇది. ఇంత జరుగుతున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం శోచనీయం అంటూ పేర్కొన్నారు.

## వినాయకుని పూజ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి దంపతులు



**తొలి అక్షరం/తోరూర్ రూరల్, సెప్టెంబర్ 16:** తొర్రురు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించినటువంటి గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా చివరిరోజు సందర్భంగా పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే యశస్విని రాజరామ్మోహన్ రెడ్డి దంపతులు, నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి అనంతరం వారు మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఆనందంగా గడపాలని అవినీతిని ఆశీస్సులు ప్రజల మీద ఎల్లప్పుడు ఉంటాయని అన్నారు ఈ కార్యక్రమంలో పట్టణ ప్రజాప్రతినిధులు పార్టీ సీనియర్ నాయకులు యూత్ నాయకులు, మహిళ నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.

## చైతన్య యాత్రకు బయలుదేరిన ఉద్యమకారులు



**తొలి అక్షరం/చెన్నారావుపేట, సెప్టెంబర్ 16:** చెన్నారావు పేట నుండి నర్సంపేట కు విచ్చేయుచున్న తెలంగాణ రాష్ట్ర ఉద్యమ కారుల చైతన్య బస్సు యాత్ర ను విజయవంతం చేయుటకు అధికసంఖ్యలో బయలుదేరిన ఉద్యమకారులు ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షు లు మల్లాడి వీరారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కౌడగాని రాజీరు,మాట్లాడుతూ తెలంగాణ తొలి,మలిదశ ఉద్యమకారులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకారు లకు ఇచ్చిన హామీని 250 గజాల ఇండ్ల స్థలం డబుల్ బెడ్రూం, 25000 వెల పెన్షన్, హెల్త్ కార్డ్స్, గుర్తింపు కార్డ్స్,వీరితోపాటు బస్ పాస్ లను వెంటనే నెరవేర్చాలని కోరడం జరిగింది .ఈ కార్యక్రమంలో మీడియా జిల్లా ఇంచార్జి యాదగిరి,గౌరవ అధ్యక్షుడు అంగోతు వీరాసింగ్ మండల అధ్యక్షులు ఉప్పునుతుల లింగమూర్తి, ఉపాధ్యక్షులు అడుగుల సాంబయ్య, ప్రధాన కార్యదర్శి లక్మన్,శీలం రాజు,అశోక్,గణేష్,రాజ్ కుమార్,చంద్రు,పోశాలు,గడ్డం రాజు,శంకర్ లింగం,చక్ర నాయక్ , కుస సుదర్శన్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మరణించిన కుటుంబాన్ని ఓదారస్తున్న పాలకుర్తి కాంగ్రెస్ ఇంచార్జ్ హన్మాండ్లు ఝున్సీ రెడ్డి



**తొలి అక్షరం/పెద్దవంగర, సెప్టెంబర్ 16:** మండలం లోని చిట్యాల గ్రామ యూత్ అధ్యక్షులు మొగులగాని రజినీకాంత్ తండ్రి మొగులగాని వెంకటసోములు ఇటీవల మరణించిన తరుణంలో పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ హనుమండ్ల ఝాన్సీ రెడ్డి పరామర్శించారు. వెంకటసోములు గారి చిత్రపటా నికి పూలమాలలు వేసి నివాళులర్పించారు, రజినీకాంత్ తల్లి గారితో మాట్లాడి ఓదార్చారు కుటుంబ సభ్యులకు మనోధైర్య యాన్ని నింపి, ప్రగాఢ సానుభూతి తెలిపారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ముద్దసాని సురేష్, ఉపాధ్యక్షులు రంగు మురళి గౌడ్, పన్నీరు వేణు, సీతారాం నాయక్, దాసరి శ్రీనివాస్, సోమన్న, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

## మహాలక్ష్మి పథకం భాగంలో లబ్ధిదారులకు ధృవీకరణ పత్రములు

**తొలి అక్షరం/నర్సింహులపేట, సెప్టెంబర్ 15:** మండల కేంద్రము లో సోమవారం తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహాలక్ష్మి పథకం లో భాగంగా ఎంపిక చేయబడిన లబ్ధిదారులకు ధృవీకరణ పత్రములు మండల ప్రత్యేక అధికారి ప్రేమకుమార్ డిసిఎస్ఓ మహబూబాబాద్ , ఎంపిఓ కిన్నెర యాకయ్య, పంచాయితీ కార్యదర్శి కె,వెంకటేశ్వర్లు, సిబ్బంది మరియు స్థానిక డీలర్లు,వెంకన్న, భిక్షం, ప్రభాకర్ పాల్గొన్నారు.



## తొర్రూరు పెద్ద చెరువు వద్ద వినాయక నిమజ్జనం ఏర్పాట్లను పరిశీలించిన పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి...



**తొలి అక్షరం/తోరూర్ రూరల్, సెప్టెంబర్ 16:** తొరూర్ పట్టణంలోని పెద్ద చెరువు వద్ద వినాయకుని నిమజ్జన ఏర్పాట్లను అధికారులు ప్రజాప్రతిని సమక్షంలో పరిశీలించడం జరిగింది, సందర్భంగా అధికారులు, పోలీసులకు ప్రజా ప్రతినిధులు వారు పలు కీలక సూచనలు చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల జాగ్రత్తలు చేపట్టాలని ఆదేశించారు, ఈ కార్యక్రమంలో తోరూర్ మున్సిపల్ చైర్మన్ మంగళపెల్లి రామచంద్రయ్య వైస్ చైర్మన్ సురేందర్ రెడ్డి సీఐ జగదీష్ ఎస్సై ఉపేందర్ తోరూర్ పట్టణ అధ్యక్షులు సోమ రాజశేఖర్ స్థానిక ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాలకుర్తి ఎమ్మెల్యే స్పందించి చికిత్స పొందుతున్న మంగళ పెల్లి పరుశరాములు కు ఎల్ఓసి ఇప్పించగలరు

**- నేషనల్ హ్యూమన్ రైట్స్ అధ్యక్షులు మంగళ పెల్లి హుస్సేన్**



**తొలి అక్షరం/తోరూర్ రూరల్, సెప్టెంబర్ 16:** తోరూర్ మున్సిపాలిటీ ఆరో వార్డు అంబేద్కర్ నగర్ కు చెందిన మంగళ పెల్లి పరశురాములు ఆదివారము 08 తారీకు బైక్ యాక్సిడెంట్ తో ప్రమాదవశాత్తు తలలో బలమైన గాయం తగలడంతో మూడు చోట్ల రక్తం గడ్డకట్టి స్పృహ తప్పిపోయాడు వెంటనే నిమ్స్ హాస్పిటల్ కి వెళ్లాలని ప్రయత్నించగా ఇక్కడ బెడ్స్ ఖాళీగా లేవని చెప్పిన వెంటనే దిక్కుతోచని పరిస్థితిలో వెంటనే హైదరాబాదు మేడిపల్లి కాకతీయ హాస్పటల్లో చేర్పించడం జరిగింది, వెంటనే ఆపరేషన్ చేయాలని డాక్టర్లు చెప్పడంతో ఆపరేషన్ చేస్తున్నారు, దానికి సుమారు 10 లక్షల రూపాయలు ఖర్చు అవుతుందని చెప్పారు దానికి పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మానవతా దృక్పథంతో స్పందించి డిప్యూటీ సీఎం, ఆరోగ్య శాఖ మంత్రి గారికి తెలియజేసి రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి ద్వారా ఎల్ ఓ సి ఇప్పించి ఆ పేద కుటుంబాన్ని కాపాడాలని కుటుంబ సభ్యులము ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గారికి ప్రాదేయపడుతూ బాధను వ్యక్తం చేయడం జరిగింది ఎమ్మెల్యే గారు మంచి మనసుతో సహకారం అందిస్తారని ఆశాభవం వ్యక్తం చేయడం జరిగింది.

## తెలంగాణ ఉద్యమకారుల బస్సు చైతన్య యాత్రకు స్వాగతం పలికిన నర్సంపేట ఉద్యమకారులు

**- అమరవీరుల స్థూపానికి నివాళుల్లు**

**- ఉద్యమ కారుల సన్మాన పోస్టర్ పోస్టర్ ఆవిష్కరణ**



**తొలి అక్షరం/నర్సంపేట, సెప్టెంబర్ 16:** నర్సంపేట పట్టణంలోని దక్షిణ తెలంగాణ ఉద్యమకారుల చైతన్య బస్సుయాత్రను రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ రాష్ట్ర మహిళ ఫోరమ్ అధ్యక్షురాలు జ్యోతి రెడ్డి నర్సంపేట నియోజకవర్గ వివిధ మండలల ఉఫ్యామకారులు ఘనస్వాగతం పలికారు నర్సంపేట పట్టణ కేంద్రంలోని నందగిరి రజినీకాంత్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమానికి బస్సు యాత్రలో భాగంగా ముఖ్య అతిథిలుగా హాజరైన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్ రాష్ట్ర మహిళ ఫోరమ్ అధ్యక్షురాలు జ్యోతి రెడ్డి తెలంగాణ అమరవీరుల స్తూపం వద్ద ఘనంగా నివాళులు అర్పించారు అనంతరం తెలంగాణ తొలి,మలిదశ , ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులతో బైక్ ర్యాలీలో పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యమమ కారులందరికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మేఫెస్టోలో హామీ ఇచ్చిన హామీలు 250 గజాల ఇండ్లు డబుల్ బెడ్ రూమ్, ఇండ్ల స్థలాలు, హెల్త్ కాడ్స్ , ఉద్యమ కారుల గుర్తింపు కాడ్స్ ,25000 వెల పెన్షన్ ఉద్యమకా రుల అందరికి అందజేయాలని రాష్ట్ర ప్రభుత్వన్ని కోరారు అదేవి ధంగా ఈ క్రింది మండలల ఉద్యమకారులు పాల్గొన్నారు నెక్కొండ, చెన్నారావుపేట, దుగ్గొండి, నల్లబెల్లి ఖానాపూర్, నర్సంపేట, అన్ని మండల ఉద్యమకారులు పాల్గొన్నారు అనంతరం ఈ నెల 27 సికింద్రాబాద్ లో జరిగే హరి హరి కలభవన్ లో తెలంగాణ ఉద్యమకారులకు ఆత్మీయ సన్మాన కార్యక్రమం పోస్టర్ ను అవిష్కరింవహరు ఈకార్య క్రమంలో వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు అల్లి యాదగిరి,మల్లాడి వీరారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కౌడగని రాజీరు, జిల్లా అధికార ప్రతినిధి ఆకుల సాంబరా వు,వరంగల్ జిల్లా మీడియా ఇంచార్జి నర్మెట యాదగిరి, దార్ల రమాదేవి, పుట్టపాక కుమరస్వామి , సుదర్శన్ , వెంకట్ రెడ్డి, దోమల రవి, నెక్కొండ అధ్యక్షులు కొత్త సంపత్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి కార్యదర్శి కత్తుల సదానందం, చెన్నారావుమండల గౌరవ అధ్యక్షులు అంగోతు వీరసింగ్, అధ్యక్షులు లింగమూర్తి, ఉపాధ్యక్షులు ఉడుగుల సాంబయ్య , తదితరులు పాల్గొన్నారు.

## మాధవనగర్‌లో మహా అన్నదానం



**తొలి అక్షరం/చెన్నారావుపేట, సెప్టెంబర్16:** ఎల్లాయిగూడెం కాలనీ మాధవనగర్ లో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో మహా అన్నదానం కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ముఖ్య అతిధి గా హాజరు అయినా చెన్నరావుపేట SI రాజేష్ రెడ్డి.. అన్ని దానాలా కన్నా అన్నదానం గొప్పదని. వచ్చే రోజుల్లో అందరు గణపతి ఆశీస్సులతో ఆయురారోగ్యాలతో సుఖసంతోషంగా ఉండాలని నర్సంపేట నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ వైస్ ప్రసిడెంట్ రూపిక శ్రావణ్ కుమార్ తెలిపారు.. ఈ కార్యక్రమం లో మండల ప్రధాన కార్యదర్శి మంచాల సదయ్య.మాజీ వార్డ్ మెంబర్ మంచాల సారయ్య గణపతి విగ్రహాదాత జల్లే బాలకృష్ణ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు మంచాల సందీప్ సౌరపు సాంబరాజు రూపిక బాబు.టేకుల బాబు గడికొప్పుల సాంబయ్య మంచాల అమరేష్ కాలేపాక ఎల్లస్వామి రూపిక సుమన్ మంచాల రాఘవులు సధిరం వినయ్ మగ్గిడి విష్ణు పోతారాజు దిలీప్ గుర్రాల వీరేష్ టేకుల తరుణ్ మంచాల ప్రసన్న కుమార్ జై రామ్ హరినాద్ బషీపాక పున్నం. అర్జున్ గ్రామ పెద్దలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## డ్యాగల శ్రీనివాస్ జన్మదిన వేడుకలను నిర్వహించిన యూత్ సభ్యులు ముదిరాజ్ సంఘం సభ్యులు



**తొలి అక్షరం/నర్సంపేట, సెప్టెంబర్ 16:** వరంగల్ జిల్లా నర్సంపేట మండలం గురిజాల గ్రామంలో యువమిత్ర యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్, తెలంగాణ ముదిరాజ్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ పుట్టిన రోజు సందర్భంగా ముదిరాజ్ సంఘం సభ్యులు మరియు యూత్ అసోసియేషన్ సభ్యులు ఆహ్వానించగా గణపతిని దర్శించుకున్నారు. అనంతరం డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ ని శాలువా కప్పిసత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ ఈకార్యక్రమంలో డ్యాగల సంపత్ ముదిరాజ్ సున్నపు బిక్షపతి ముదిరాజ్, కొక్కు సాంబయ్య ముదిరాజ్, ఆకుల అశోక్ గౌడ్, చింతకాయల కొమ్మాలు, ఆకుల వెంకటేశ్వర్లు గౌడ్, నర్ర కుమార్ ముదిరాజ్ లతో పాటు యువ మిత్ర అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## నెక్కొండలో సివిల్ హాస్పిటల్ ఏర్పాటు చేయాలి: బిఆర్‌యస్ నేతల డిమాండ్



**తొలి అక్షరం/నెక్కొండ, సెప్టెంబర్ 16:** నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు నెక్కొండ మండలంలో బి.ఆర్.యస్ పార్టీ మండల నాయకత్వం పత్రిక సమావేశాన్ని ఏర్పాటు చేయడమైనది ఈ సమావేశంలో బి.ఆర్.ఎస్ నాయకులు మాట్లాడుతూ... నర్సంపేట నియోజకవర్గన్ని మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి హెల్త్ హబ్ గా తయారు చేయడం జరిగింది అందులో నర్సంపేటకు ఎవరు ఊహించని మెడికల్ కళాశాల నర్సింగ్ కళాశాల జిల్లా హాస్పిటల్ ను ఏర్పాటుచేసి నిరుపేదలకు కార్పొరేట్ వైద్యాన్ని అందుబాటులోకి తీసుకొని వచ్చారు అదేవిధంగా నెక్కొండ మండలానికి కూడా సివిల్ హాస్పిటల్ ఏర్పాటు చేయడం కోసమే ఆనాటి వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు చేత ప్రతిపాదనలో సిద్ధం చేయడం జరిగింది దురదృష్టవశాత్తు ప్రభుత్వం మారడంతో ఆ ప్రతిపాదన ముందుకు సాగలేదు, కావున ఇప్పుడున్న నాయకత్వం ఇప్పుడున్న ప్రభుత్వం నెక్కొండలోని సివిల్ హాస్పిటల్ ఏర్పాటు చేసి నిరుపేదలకు వైద్య సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేస్తున్నామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సంగని సూరన్న, మాజీ ఎంపీపీ జాటోత్ రమేష్ నాయక్, సొసైటీ చైర్మన్ మారం రాము, నాయకులు కొమ్ము రమేష్ యాదవ్, మాజీ సొసైటీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి, తాటిపల్లి శివకుమార్,గాదె భద్రయ్య,కారింగుల సురేష్ గౌడ,పొడిశెట్టి సత్యం,తోట సాంబయ్య,బక్కి కుమారస్వామి, బాధవత్ రవి,ప్రభాకర్,జుట్టుకొండ వేణు,ఈదునూరి వెంకన్న,పట్టణ యూత్ అధ్యక్షులు బొడ్డుపల్లి రాజు,శ్రీనాథ్,శ్రీనివాస్,రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## లడ్డు వేలం పాటను దక్కించుకున్న మాలి దేవీ రాంసింగ్ దంపతులు

**- రామ విలాస్ బజార్ సునార్ సంఘం ఆధ్వర్యంలో...**

**- గంగమ్మ ఒడికి చేరిన గణనాథుడు**





**తొలి అక్షరం/మానుకోట, సెప్టెంబర్ 16:** మహబూబాద్ జిల్లా మరిపెడ పట్టణ కేంద్రంలోని రామ విలాస్ బజార్ సునార్ సంఘం గోల్డ్ వ్యాపారస్తుల ఆధ్వర్యంలో నవరాత్రులు మండపంలో గణనాథుడు పూజలను అందుకున్నారు.విగ్రహని అందజేసిన దాత మాలి ప్రతాప్ సింగ్ అన్నమ్మ దంపతులు,ఎల్లప్పుడూ వ్యాపారాలతో రద్దీగా ఉండే రామ విలాస్ బజార్ లో ప్రతి సంవత్సరం లడ్డు పాట రసవతారంగా జరుగుతుంది.అలాగే ఈ సారి జరిగిన లడ్డు వేలం పాటలో మాలి దేవి రాంసింగ్ తనయుడు జగదీశ్వర్ కుటుంబ సభ్యులు 22116/ రూపాయలకు లడ్డును దక్కించుకున్నారు.మౌర్య స్వామి దంపతులు మరో చిన్న లడ్డును 5516/ రూపాయలకు,కత్రి శ్వేత దంపతులు 2216/ రూపాయలకు లడ్డూ,రాంపురం ఎల్ఐసి కృష్ణ హుండీ పాట 6616/ రూపాయలకు దక్కించుకున్నారు.విఘ్నేశ్వరుని మండపంలో నవరాత్రులు పూజలు అందుకున్న లడ్డు,హుండీ దక్కించుకున్న భక్తులకు విఘ్నాలు తొలగి గణనాధుని ఆశీస్సులతో చేసే ప్రతి వ్యాపారంలో లాభపెక్ష కలిగి కుటుంబ సభ్యులు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండే విధంగా గణనాధుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటుంది.మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలో రామ విలాస్ బజార్ సునార్ సంఘం ఆధ్వరంలోని మండప గణనాథుడికి ప్రత్యేక గుర్తింపు అనేది ఉంటుంది.అలాగే అన్నదానం నిర్వహణ కూడా ఎంతో హోట్టహాసంగా ప్రతి ఏటా నిర్వహిస్తున్నారు.నవరాత్రులు యువకులు గణనాధుని పై భక్తితో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మహిళలు,మహిళా భక్తులు కుంకుమ పూజ నిర్వహించడంతో పాటు ప్రతి పూజ కార్యక్రమంలో ప్రత్యేక భర్తీశ్రద్ధలను చూపించారు.డప్పు వాయిద్యాలతో,ఆటపాటల నవృత్యాల నడుమ గణనాధుని భక్తి శ్రద్ధలతో మళ్లీ రా గణనాథుడు అంటూ గంగమ్మ ఒడికి చేర్చారు.ఈ కార్యక్రమంలో ఏడవ వార్డ్ అధ్యక్షులు మాలి బాలాజీ,సునార్ సంఘం గౌరవ అధ్యక్షులు మాలి ప్రతాప్ సింగ్, మాలి రాంసింగ్,మాలి చరణ్,మాలి గణేష్,మునవర్ నాగేశ్వరావు,మాండన్ కరణ్ సింగ్,గోగునాథ్ గోపి,గోగునాద్ దోలత్ రామ్,మాలి విజయ్,తునగర్ సైదుల్,మౌర్య రాంకిషన్,రునావల్ వీరన్న,గణేష్,కళ్యాణ్, రాజు, పరమేష్, చిన్న,స్వామి, అరవింద్, యాకు, సందీప్, అనిల్,నరేష్,చింటూ, తునిగర్ గోపి,మునావర్ అనిల్,బట్టి సంజయ్,జస్వంత్,సాయి తేజ,సునీల్, వీరన్న, విజయ్, మహేందర్, సురేష్,యాకుబ్, శేషు,అశోక్, జగదీష్,విజయ్, వీరన్న,కిషోర్,మహిళా భక్తులు ఇంకా తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వినాయక నిమజ్జనం

**- మండల కేంద్రంలో గణపతిని అంగరంగ వైభవంగా ఊరేగింపులు - పలు మండపాల వినాయకులను సుమారు 20 విగ్రహాలని నిమజ్జనం చేసినట్లు కమిటీ సభ్యులు తెలిపారు**





**తొలి అక్షరం/నరసింహుల పేట, సెప్టెంబర్ 15:** మహబూబాబాద్ జిల్లాలోని నర్సింహులపేట మండల కేంద్రంలో చౌరస్తా శ్రీ విజ్ఞేశ్వర భక్త బృందం ఆధ్వర్యంలో. మారుతి నగర్. పొట్టి శ్రీరాములు. గాంధీ బజార్. తో పాటు వివిధ గ్రామాలలో వెలసిన వినాయక విగ్రహానికి భక్తిశ్రద్ధలతో పూజ లు నిర్వహించి నిమజ్జనం చేశారు. పలు గ్రామాల్లో వినాయక నిమజ్జనాన్ని వైభవంగా జరుపుకు న్నారు. ఈ సందర్భంగా ట్రాక్టర్లు బండిపై మంగళవా యిద్యాలు, కోలాటాలు, బాణాసంచాల పేలుళ్ల నడుమ ఊరేగింపు నిర్వ హించారు. నిర్వాహకులు అన్నదానం, తీర్థప్రసాదాలను అందజేశారు.శ్రీ విజ్ఞేశ్వర భక్త బృందం ఆధ్వర్యంలోగణేశ లడ్డు పాటలు ఒకటి 6000 రూపాయలు రెండవది మూడు వేల రూపాయలు. మూడవది నాలుగువేల రూపాయలు ఒకటి డ్రాలో తీశారు గణేష్ లడ్డు సొంతం చేసుకున్నారు మండల కేంద్రంలో శ్రీ విజ్ఞేశ్వర భక్త బృందం వారి ఆధ్వర్యంలో మండల కేంద్రంలో అంగరంగ వైభవంగా గణపతినీవాడ వాడ తిరిగి నెల్లికుదురు మండలంలోని ఆకేరు వాగులో ఘనంగా నిమజ్జనం చేశారునిమజ్జనం సందర్భంగా ఎలాం టి గొడవలు రాకుండా పోలీసు బందోబస్తు నిర్వహించినట్లు స్థానిక ఎస్సై ఎం సురేష్ పోలీస్ బంధపస్తుతో నిర్వహించారుఈ కార్యక్రమంలో శ్రీ విజ్ఞేశ్వర భక్త బృందం సభ్యులు బత్తుల రమేష్. కే జగదీశ్వర్. సిహెచ్ విక్రమ్. ఎండి నహీం పష. ఎం వేణు. శ్రీను. ఎం యాదగిరి ఏరా నాగి రమేష్.వేముల విజయ్. రమేష్ బాబు కే రమేష్. ఎం వేణు. మధు..తో పాటు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా వినాయక చవితి ఉత్సవాలు

**- బొజ్జ గణపయ్యకు 108 రకాల ఫలహారాలు - వినాయక ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో....**



**తొలి అక్షరం/తొర్రూర్ రూరల్, సెప్టెంబర్ 16:** తొర్రూరు డివిజన్ కేంద్రంలోని వినాయక ఫ్రెండ్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 9వ రోజును పురస్కరించుకొని 108 రకాల ప్రసాదాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమనికి వినాయక ఫ్రెండ్స్ అసోసియేషన్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అసోసియేషన్ మహిళా సభ్యులు ఉత్సహంతో పాల్గొని తీరొక్క ప్రసాదలు స్వామి వారికీ సమర్పించారు.స్వామీ వారికీ ఎంతో ఇష్టమైన వుండ్రాళ్ళు, కుడుములు, దద్దోజనం లడ్డు తో పాటు 108 వెరైటీ ప్రసాదలను స్వామి వారికీ ప్రతి సంవత్సరం సమర్పించి స్వామి వారిని భక్తి శ్రద్దలతో పూజిస్తామనిఅసోసియేషన్ అధ్యక్షులు కంధకట్ల సోమశేఖర్ అన్నారు.అదే విధంగా హిందూ సాంస్కృతి సాంప్రదాయాలను అనుసరించి నిమజ్జనం కార్యక్రమం లో అసోసియేషన్ మహిళల చేత కోలాటం దండియా ఆటపాటలతో అమ్మ వారి వేశాధారణ గెటప్ లతో ప్రశాంతమైన వాతావరణంతో గణపతి స్వామి వారిని ఊరేగింపు కార్యక్రమం జరిపి నిమజ్జనం చేస్తామని ప్రధాన కార్యదర్శి పద్మం యాదగిరి అన్నారు.ఈ కార్యక్రమంలో కోశాధికారి బీజ్జలా సోమయ్య, గౌరవ అధ్యక్షులు రేగూరి నర్సయ్య అసోసియేషన్ సభ్యులు వనంమోహన్ చిదర మహేష్ కూరపాటి శ్రీనాథ్ అడపు స్వామి కూరపాటి సోమయ్య జంగిలి రామ్మూర్తి పుప్పాల రవీందర్ జంగిరి కొమరయ్య గుమ్మడి రాజు యాకయ్య శ్రావణ్ కుమార్ కూరపాటి జగన్ ,కొండ్లె ఉమేష్, ఎనగందుల మురళి తదితరులు పాల్గొన్నారు.

# అన్ని దానాల్లో కెల్లా గొప్పది అన్నదానం

**- 250 మంది వరద బాధితులకి అన్నదాన కార్యక్రమం**

**- సాయి అక్షిత డెవలపర్ ఎండి సిహెచ్ రాజకుమార్**



**తోలి అక్షరం/మరిపెడ, సెప్టెంబర్ 16:** మహబూబాద్ జిల్లా మరిపెడ మండలం తండ ధర్మారం గ్రామపం చాయతీ పరిధిలోని సీతారాం నాయక్ తండా గ్రామంలో సాయి అక్షిత ఇంఫా డెవలపర్స్ ఆధ్వర్యంలో 250 మందికి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఆకేరువాకు పొంగి తీవ్రంగా వరదలు వచ్చి ఇండ్లు మునిగి నష్టపోయిన రైతులకి తమవంతుగా ఒక పూట భోజనం అయిన పెట్టాలి అన్న ఆలోచనతో ఈ అన్నదాన కార్యక్రమాన్ని చేయడం జరిగింది అన్నారు అన్ని దానాల్లోకెల్లా గొప్పది అన్నదానం మిగతావారు కూడా బాధితులకి తమకి తోచిన సహాయం చేయాలి అని కోరారు అలాగే స్వచ్ఛంద సంస్థలకి వ్యాపారవేత్తలకి కూడా పిలుపునిచ్చారు.సాయి అక్షిత ఇన్ఫాంట్ డెవలపర్స్ గ్రూప్ ఆఫ్ కంపెనీ టీం మేనేజర్స్ గంట శ్రీనివాస్ సలవాది పాండురంగ చిరుముల తిరుమలేష్ కిరణ్ వెంకట మల్లు రమేష్ తదితరులు పాల్గొన్నారు

# బాధిత కుటుంబాలకు ఆర్థిక చేయూత

**తొలి అక్షరం/కురవి, సెప్టెంబర్ 16:** మహబూబాబాద్ జిల్లాలోని కురవి మండలం అయ్యగారిపల్లి గ్రామంలో ఇటీవల మృతి చెందిన కుటుంబాలకు గ్రామానికి చెందిన జక్కుల నాగన్న,జిన్నా చింటూలు ఆర్థిక చేయూతనందించారు.గ్రామానికి చెందిన వడ్లకొండ సైదమ్మ, అక్కి ఎల్లమ్మలు ఇటీవల మృతి చెందారు. మృతుల కుటుంబ ఆర్థిక పరిస్థితి తెలుసుకున్న నాగన్న ,చింటూ తమ వంతు సహాయం చేయాలనే సదుద్దేశంతో ముందుకు వచ్చారు. అందులో భాగంగా ఇరుకుటుంబ సభ్యులకు 75 కేజీల బియ్యం,2500రూపాయలు అందించి కుటుంబానికి మనోధైర్యాన్ని అందించారు.కార్యక్రమంలో కడారి రమణయ్య, కడారి వీరన్న,సోమనబోయిన లక్ష్మయ్య, నరేందర్,విజయ్,వీరమల్లు,నాగన్న, వెంకన్న,లింగబాబు, మల్లేశం, సుభాష్,రమేష్, లక్ష్మీనారాయణ, వేణు,బుర్ర భిక్షం, రమేష్ లు పాల్గొన్నారు.



# సీజనల్ వ్యాధుల పట్ల ప్రజల్లో అవగాహన కల్పించాలి

**- పిహెచ్‌సిని తనిఖీ చేసిన ప్రజా ఆరోగ్య సంచాలకులు, డాక్టర్ రవీందర్ నాయక్..**

**తొలి అక్షరం/నెల్లికుదురు,(కేసముద్రం)సెప్టెంబర్ 16:** సీజన వ్యాధుల పట్ల ప్రజల్లో అవగాహన





కల్పించాలని రాష్ట్ర ప్రజారోగ్య సంచాలకులు (డి హెచ్)డాక్టర్ రవీందర్ నాయక్ సూచించారు. సోమవారం కేస ముద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.ఈసందర్భంగా డాక్టర్ రవీందర్ నాయక్ మాట్లాడుతూ గత కొన్ని రోజుల క్రితం కురిసిన వర్షాలకు ఏర్పడిన పరిస్థితులపై గ్రామాలలో సీజనల్ వ్యాధుల ప్రబలే అవకాశం ఉందని, వ్యాధులను అరికట్టడానికి అవసం మేరకు వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని గ్రామాల్లో ప్రజలకు వైద్య సేవలు అందించడంలో నిర్లక్ష్య వహించరాదని ఎప్పటికప్పుడు సీజనల్ వ్యాధుల పట్లఆరా తీయ్యాలనికోరారు.సీజన్ వ్యాధులపై ఈ సందర్భంగా ఆరోగ్య సిబ్బందికి, వైద్యాధికారులకు సలహాలు సూచనలు ఇవ్వడం జరిగినది, సీజనల్ వ్యాధులను అరికట్టడానికి చేయవలసిన జాగ్రత్తల గురించి వివరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ మురళీధర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ కిషోర్, శ్రవణ్, ధన్నసరి పల్లె దావఖాన వైద్యాధికారి డాక్టర్ శ్రీకాంత్,డాక్టర్ స్పందన ఆరోగ్య సిబ్బందితదితరులుపాల్గొన్నారు.

# అన్ని దానాలలో కెల్లా అన్నదానం గొప్పది: ఎస్సై చిర్ర రమేష్ బాబు..





**తొలి ఆక్షరం/నెల్లికుదురు,సెప్టెంబర్ 16:**అన్ని దానాల్లో కెల్లా అన్నదానం గొప్ప దని సానిక ఎస్సై చిర్ర రమేష్ బాబు అన్నారు. గణపతి నవరాత్రోత్సవాలను పురస్కరించుకొనిమండలంలోని మునిగలవీడు గ్రామంలో మహా అన్నదాన కార్యక్రమంను ఎస్సై రమేష్ బాబు ప్రారంభించారు. మునిగలవీడు గ్రామంలోని మరిగడ్డ వారి ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి మహా గణనాథునికి చిర్ర రమేష్ బాబు పాలుపంచుకొని గణనాథుని ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీస్సులు పొందడం జరిగింది, ఈ సందర్భంగా రమేష్ బాబు మాట్లాడుతూ జరగబోయే గణేష్ నిమజ్జన కార్యక్రమంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా గ్రామ ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవలనిసూచించారు. ఈకార్యక్రమంలో పాపారావు రాజుయాదవ్,అచ్చ శ్రీను, వీరాస్వామి, వినోద్ కుమార్, సతీష్ యాదవ్, దేశబోయిన శ్రీశైలం,పాపన్న, రాస సతీష్, ఉప్పన్న, భీరయ్య,యాకన్న, తుప్పతురి యాకన్న, శ్రీరాం రమేష్, ఎస్కే. రహిమత్, సందీప్, ఉదయ్, బాలరాజు రమేష్, లింగాన్న, బుద్దే నగేశ్, పాయిలి ఉదయ్ సర్వేశ్, హమీద్, బాబా ,తదితరులు పాల్గొన్నారు.

# నా ఖమ్మం కోసం నేను మానవత్వం చాటుకున్న అంగన్వాడి టీచర్ ఉండేటి ఉపేందర్ నాగేంద్ర



**తొలి అక్షరం/తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 16:** ఇటీవల కురిసిన అకాల వర్షాలకు నిరాశనులై తీవ్రంగా నష్టపోయిన వరద బాధితుల కోసం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పిలుపుమేరకు గ్రామ పంచాయతీ నుంచి వసూలు చేస్తున్న సహాయం లో భాగంగా దమ్మాయిగూడెం గ్రామ గ్రామానికి చెందిన అంగన్వాడీ టీచర్ ఉండేటి ఉపేందర్... నాగేంద్ర,10116(పదివేల నూటపదహార్లు) దమ్మాయిగూడెం గ్రామ పంచాయతీ కార్యదర్శి కి అందించడం జరిగింది చిరు ఉద్యోగి అయిన తను పెద్ద మొత్తంలో సహాయం చేసి మానవత్వం చాటుకుని ఇతరులకు ఆదర్శంగా నిలిచి పలువురు ప్రశంసలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రమేష్ పంచాయతీ సిబ్బంది జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# కౌశిక్ రెడ్డి తస్మాత్ జాగ్రత్త.....

**- సీఎం రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు**

**- మహబూబాద్ జిల్లా సీనియర్ నాయకులు దాసరి ప్రకాష్**



**తొలి అక్షరం/ఇనుగుర్తి ,సెప్టెంబర్ 16:** కుటుంబాన్ని స్వార్థ రాజకీయాలకు వాడుకొని తను ఎంఎల్ఏ గా విడిపోతే ఆత్మహత్య చేసుకుంటామని ప్రజలను మభ్యపెట్టి గెలిచిన కౌశిక్ రెడ్డి తెలంగాణ ప్రజానీకానికి అభివృద్ధి, సంక్షేమ పథకాలను అందిస్తున్నసిఎం రేవంత్ రెడ్డి పై అహంకారపు మాటలు మాట్లాడుతున్న కౌశిక్ రెడ్డి తస్మాత్ జాగ్రత్త అంటూ మహబూబాద్ జిల్లా సీనియర్ నాయకులు దాసరి ప్రకాష్ హెచ్చరించారు.ఈ సంధర్భంగా ప్రకాష్ మాట్లాడుతూ సిఎం రేవంత్ రెడ్డి పై మాట జారితే నాలుక కోస్తామని హెచ్చరించారు.మాజీ సీఎం కేసీఆర్ కు కాపలా కుక్కలా ఉండే నీకు, ప్రజాదరణ కలిగిన సీఎం రేవంత్ రెడ్డి నీ విమర్శించే స్థాయి కాదన్నారు.రేవంత్ రెడ్డి ఒక్క పిలుపునిస్తే ఆయన అభిమానులు ,కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నీ భరతం పడతారని అన్నారు.

# అన్నిధానాలలో కన్నా అన్నదానం గొప్ప

**- ఛత్రపతి శివాజీ యూత్ ఆధ్వర్యంలో అన్నదానం**

**- కాంగ్రెస్ సీనియర్ నాయకులు తోటకూరి శ్రీనివాస్**





**తొలి అక్షరం/పెద్దవంగర, సెప్టెంబర్16:** మండలం లోని అవుతాపురం గ్రామం లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తోటకూరి శ్రీనివాస్ మాట్లాడుతూ అన్ని దానాలలో కన్న గొప్ప దానం అన్నదానం అనే విధంగా మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తోటకూరి శ్రీనివాస్అన్నారు వారి చేతుల మీదుగా చత్రపతి శివాజీ మహారాజ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం లో భాగంగా గ్రామ పార్టీ అధ్యక్షుడు బొమ్మరబోయిన రవి ప్రభాకర్.కమిటీ సభ్యులు. మధు గోపాల్.తండాల సంపత్.కమ్మగాని బిక్షపతి. పగిడి పాల కొమురయ్య.గాదెరాజు రోహిత్.ఆకాష్.రవి.రాజ్ కుమార్ సంపత్. సోషల్ మీడియా కోఆర్డినేటర్ కాసోమాచారి. గోపాల్.పాలబిందెల సంపత్. హరీష్.గాదేరాజు రోహిత్. వెంకటేష్.సలిదండి ఈ రాకేష్.చాట్ల లక్ష్మీనారాయణ. సాయిప్రసన్న చారి.చలిదండి వీరేష్. తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ జర్నలిస్టు సంపత్‌కు రాష్ట్ర కమిటీలో చోటు..

**- హర్షం వ్యక్తం చేసిన పలువురు జర్నలిస్టులు**



**తొలి అక్షరం/నెల్లికుదురు (కేసముద్రం)సెప్టెంబర్ 16:** కేస ముద్రం మండల కేంద్రానికి చెందిన సీనియర్ జర్నలిస్టు బండి సంపత్ కురాష్ట్రకమిటీలో చోటు దక్కింది.జర్నలిస్ట్ హౌస్ సైట్స్, వెల్ఫేర్ కమిటీ రాష్ట్రకార్యవర్గ సభ్యునిగా మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలకేంద్రానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ బండిసంపత్ కుమార్ నియామించడంజరిగింది.సోమవారం జరిగిన రాష్ట్ర కమిటీ సమావేశంలో ఈమేరకు నియామక చేపట్టగా టియుడబ్ల్యూజే(ఐజేయు) లో అత్యంత కీలకమైన సభ్యులుగా ఉండే ఈ రాష్ట్రకమిటీలో చైర్మన్ తోపాటు. ఏడుగు రు మాత్రమే సభ్యులు ఉంటారు.కీలకమైన విభాగంలో రాష్ట్రక మిటీలో జిల్లా నుంచి స్థానం దక్కించుకున్న సంపత్ ను మహ బూబాబాద్ జిల్లాకమిటీతో పాటు వివిధ మండలాలకు చెందినజర్నలిస్టులు హర్షంవ్యక్తంచేస్తూ అభినందించింది.

# 7 క్వింటాల నల్ల బెల్లం పట్టివేత..

**- ఇద్దరిపై కేసు నమోదు..**

**తొలిఅక్షరం/ నెల్లికుదురు,సెప్టెంబర్ 16:** అక్రమంగా ఇంటి వద్ద నిల్వ చేసిన 7 క్వింటాళ్ల నల్లబెల్లని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై చిర్ర రమేశ్ బాబు. వెల్లడించారు.సోమవారం మండలంలోని సంధ్య తండ గ్రామ శివారు ధర్మ తండా గ్రామములో పక్కా సమాచారం మేరకు రైడ్స్ నిర్వహించడం జరిగిందని తండాకు చెందిన ధరంసోత్ క్రిష్ణ, బానోత్ వెంకటేష్ ల వద్ద 72 వేలు విలువగా అక్రమంగా నిల్వ చేసిన 14 బస్తాల నల్లబెల్లం, ఒక బస్తా పటికలు స్వాధీనం చేసుకోవడం జరిగిందని ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేయనైనదని వెల్లడించారు. మారక ద్రవ్యాలను అక్రమంగా విలువ ఉంచిన రవాణా చేసిన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సదరు నాటు సారాయికి ఉపయోగించే నల్ల బెల్లం పట్టిక నిలువ ఉంచిన తరలించిన వారిని ఉపేక్షించేది లేదని ఈ సందర్భంగా హెచ్చరించారు.



# గంగమ్మ ఒడికి గణనాథుడు

- నవరాత్రులు పూజలు అందుకున్న గణేశుడు
- అంగరంగ వైభవంగా డీజే మోతలతో గణేషుడి యాత్ర







**తొలి అక్షరం/డోర్నకల్ /మరిపెడ, సెప్టెంబర్ 16:** నవరాత్రులు మండపంలో గణనాధుని కొలుచుకుని ప్రత్యేక భక్తి శ్రద్ధలతో పూజలను నిర్వహించారు. మరిపెడ మున్సిపాలిటీ పూల బజార్ సునార్ సంఘం గణేష్ కమిటీ నిర్వాహకుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపంలో గణనాధుని లడ్డు వేలం పాటలో మునవర్ దేవి వీరన్న కుటుంబ సభ్యులు 18016/ రూపాయలతో లడ్డు ను దక్కించుకున్నారు.తునగర్ విజయ్ చిన్న లడ్డును,హుండీ ను ప్రేమ్ వేలం పాటలో దక్కించుకోగా కమిటీ నిర్వాహకులు శాలువాతో సత్కరించి ఆ విఘ్నేశ్వరుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటుందని విఘ్నాలు తొలగి చేసే ప్రతి వ్యాపారం, పనులలో విజయం సాధిస్తారన్నారు. నవరాత్రులు ప్రత్యేక పూజలు చేసిన విగ్నేశ్వరుని లడ్డు ప్రసాదం అందుకోవడం అదృష్టంగా భావించుకోవాలన్నారు. మహిళల కోలాటం ఎంతో చూడ ముచ్చటగా ఉండి అందరిని ఆకట్టుకున్నారు. గణనాధుని గంగమ్మ ఒడికి చేర్చడానికి డప్పు సప్పులతో నవృత్యాలతో,తీన్మార్ స్టెప్పులేసి చిన్నపిల్లలు సైతం విఘ్నేశ్వరునిపై భక్తి భావాన్ని చాటుకున్నారు.ఈ కార్యక్రమం లో నవరాత్రులు మండపంలో గణనాధుని కొలుచుకుని ప్రత్యేక భక్తి శ్రద్ధలతో పూజలను నిర్వహించారు. మరిపెడ మున్సిపాలిటీ పూల బజార్ సునార్ సంఘం గణేష్ కమిటీ నిర్వాహకుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపంలో గణనాధుని లడ్డు వేలం పాటలో మునవర్ దేవి వీరన్న కుటుంబ సభ్యులు 18016/ రూపాయలతో లడ్డు ను దక్కించుకున్నారు.తునగర్ విజయ్ చిన్న లడ్డును,హుండీ ను ప్రేమ్ వేలం పాటలో దక్కించుకోగా కమిటీ నిర్వాహకులు శాలువాతో సత్కరించి ఆ విఘ్నేశ్వరుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటుందని విఘ్నాలు తొలగి చేసే ప్రతి వ్యాపారం, పనులలో విజయం సాధిస్తారన్నారు. నవరాత్రులు ప్రత్యేక పూజలు చేసిన విగ్నేశ్వరుని లడ్డు ప్రసాదం అందుకోవడం అదృష్టంగా భావించుకోవాల న్నారు.మహిళల కోలాటం ఎంతో చూడ ముచ్చటగా ఉండి అందరిని ఆకట్టుకున్నారు. గణనాధుని గంగమ్మ ఒడికి చేర్చడానికి డప్పు సప్పులతో నవృత్యాలతో,తీన్మార్ స్టెప్పులేసి చిన్నపిల్లలు సైతం విఘ్నేశ్వరునిపై భక్తి భావాన్ని చాటుకున్నారు.ఈ కార్యక్రమం లో విగ్రహ దాత మౌర్య రమేష్,ఆడానియా లాల్ సింగ్,మాలి గోపాల్ సింగ్,మునవర్ వీరన్న,మౌర్య శ్రీను,మౌర్య సతీష్,ఆడానియా ప్రేమ్,ఆడానియా ముకేష్,మాలి పుల్ సింగ్,మునవర్ సింకిందర్,భూక్య రవి,బాధవత్ శ్రీనివాస్,తునగర్ సురేష్,మునవర్ రాజేష్,సహదేవుడా నగేష్,మునవర్ అనిల్,సునీల్,మౌర్య రవి,యూత్ రాజేష్,గణేష్,రాకేష్, కాలనీవాసులు,మహిళా భక్తులు ఇంకా తదితరులు పాల్గొన్నారు.

## విజ్ఞాన్ మురళి సార్ ఎంతో మందికి విద్య బుద్ధులు నేర్పిన కుటుంబానికి చేయూత..

- అండగా ఉంటామన్న చిన్ననాగారం పేరెంట్స్



**తొలి అక్షరం/ఇనుగుర్తి, సెప్టెంబర్ 16:** మండల కేంద్రం ఇనుగుర్తి కి చెందిన విజ్ఞాన్ పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు వేననగండ్ల మురళీమోహన్ ఇటీవల అనారోగ్యంతో కన్నుమూశారు.చిన్ననాగారానికి చెందిన విద్యార్థుల తల్లిదండ్రులు సోమవారం మురళి సార్ కుటుంబాన్ని పరామర్శించారు. చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. 50 కిలోల బియ్యంతో పాటు, రూ.2000 ఆర్థిక సహాయం అందజేసి చేయూతనిచ్చారు.సార్ సతీమణికి పిల్లలకు ధైర్య వచనాలు చెప్పి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో విజ్ఞాన్ స్కూల్ కరస్పాండెంట్ గంజి వీరేందర్ రెడ్డి,పేరెంట్స్ చెడుపాక వెంకన్న,యాకూబ్, యాకయ్య, శేఖర్,వెంకన్న, రమేష్, సంజీవ, రవి,జంపయ్య, సురేష్,శ్రీను, చిన్న యాకూబ్,మునిగంటి రమేష్,మూరగుండ్ల సుమన్, అయినాల కిరణ్,మిట్ట గడుపుల యాకయ్య,తాడూరి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## గంగమ్మ ఒడికి చేరిన గణనాథులు

- ఏలు వారి గూడెం గ్రామాలలో ఘనంగా గణేష్ శోభాయాత్ర





**తొలి అక్షరం/తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 16:** వినాయక చవితి సందర్భంగా మండల పరిధిలోని పలు గ్రామాల్లో అంగరంగ వైభవంగా తొమ్మిది రోజులు ఎంతో భక్తి శ్రద్ధలతో భక్తులు పూజలు నిర్వహించి కుంకుమ పూజలు దీపాల అలంకరణ అన్నదానాలు నిర్వహించి నవరాత్రి నవరాత్రులు మండపాల వద్ద మహిళలు చిన్నారులు ఆటపాటలతో కన్నుల పండగ సాగిన గణేష్ ఉత్సవాలు నవరాత్రులు ముగియటంతో సోమవారం గణనాథులను గంగమ్మ ఒడికి చేర్చారు. మండల పరిధిలోని ఏలువారిగూడెంలో కీర్తిశేషులు యల్మారెడ్డి సత్యనారాయణ రెడ్డి కుమారులు యల్మారెడ్డి అశోక్ రెడ్డి యల్మారెడ్డి జైపాల్ రెడ్డి ఎన్నారై కాంగ్రెస్ కన్వీనర్ యల్మారెడ్డి నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా గణేష్ శోభాయాత్ర నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గణేష్ దీవెనలతో ప్రజలంతా సుఖశాంతులతో సిరిసంపదలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు ప్రతి సంవత్సరం గణేష్ ఉత్సవాలను ఎలువారి గూడెం గ్రామంలో ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు. శోభాయాత్రలో గ్రామంలో డీజే సప్పులతో యువకుల ఆటపాటలతో గ్రామంలో సందడి నెలకొంది ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దేవరం దేవేందర్ రెడ్డి గ్రామ పెద్దలు కంచల భద్ర రెడ్డి మద్దికుంట్ల యమునా రెడ్డి ముదిరెడ్డి వీరారెడ్డి యల్మారెడ్డి వెంకట్ రెడ్డి మద్దికుంట్ల మధుసూదన్ రెడ్డి గుగులోత్ భాస్కర్ గుగులోత్ నరసింహ కోసూరి బుచ్చయ్య మద్దికుంట్ల గోవిందరెడ్డి చింత రెడ్డి రఘురాం రెడ్డి రేఖ వినోద్ కుమార్ గుగులోత్ బావ్ సింగ్ పడిశాల వెంకన్న గుగులోత్ రవీందర్ పూసపాటి ముత్తయ్య గాజుల శ్రీరాములు పాల్గొన్నారు.

## పిండిప్రోలు అంబేద్కర్ నగర్ కాలనీలో అన్నదాన కార్యక్రమంలో ఎస్సై కూచిపూడి జగదీష్





**తొలి అక్షరం/తిరుమలాయపాలెం సెప్టెంబర్ 16:** తిరుమలాయపాలెం మండల పరిధిలోని పిండిప్రోలు అంబేద్కర్ నగర్ కాలనీలో వినాయకుడికి భక్తి శ్రద్ధలతో పూజలను అందిస్తున్న సందర్భంగా పూజను గౌతమి విద్యాసంస్థల అధినేత కాంపాటి బాబురావు గణనాథుడికి పూజలో పాల్గొని ఉరువడా అంత గ్రామంలో ప్రజలకు ఏ అడ్డంకులు ఏ వ్యాధులు ప్రబలకుండా సుఖ సంతోషాలతో ఉండాలని వెడుకున్నట్లు వారు తెలిపారు. ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని పాడిపంటలు సమృద్ధిగా పండాలని కుల మత బేధం లేకుండా ప్రజలందరూ కలిసి మెలసి ఉండాలని ఆ గణనాథుని ఆశీస్సులు ఎల్లవేళలా ప్రజలకు ఉండాలని వేడుకోవడం జరిగిందని తెలిపారు. ప్రజలందరూ దైవ సన్మార్గంలో నడిచినట్లయితే శాంతి ముక్తి మార్గం లభిస్తుందని వారు అన్నారు. అన్ని దానాలలో అన్నదానం గొప్పదని తెలిపారు. ఈ అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక ఎస్సై కూచిపూడి జగదీష్, అన్నదాన కార్యక్రమం నిర్వహించడం చాలా సంతోషకరంగా ఉందని అదేవిధంగా ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో సంతోషంగా పండుగ జరుపుకోవాలని పేర్కొన్నారు. ఈ అన్న ప్రసాదాన్ని గ్రామ ప్రజలతో పాటు చుట్టుప్రక్కల ప్రజలు కూడా పెద్ద ఎత్తున పాల్గొన్నారు. యువత కూడా ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాలుపంచుకోవడం సంతోషంగా ఉందన్నారు. కుల మతాలకతీతంగా వినాయక చవితి ఉత్సవాలు జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఆధ్యాత్మిక భావంతో మానసిక శక్తి సిద్ధించడంతోపాటు సేవా దృక్పథం అలవాటవుతుందని గ్రామంలో స్నేహపూర్వక వాతావరణం నెలకొంటుందన్నారు. వినాయక చవితి నవరాత్రులు ప్రతి ఒక్కరూ భక్తి శ్రద్ధలతో జరుపుకుంటూ లోక కళ్యాణార్థం క్షేమం కోసం పూజలు అన్నదనాల్లో నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యూత్ సభ్యులు పప్పుల ప్రసాద్ దోమల క్రాంతి కుమార్ మెట్టు మధు పప్పులు ఉపేందర్ పప్పుల చందన్ పదముత్తు దేవా తదితరులు పాల్గొన్నారు.

## గణపతి మండపం వద్ద కుంకుమ పూజలు,మహా అన్నప్రసాధ వితరణ

- అర్చకులు దాస్యం రంగనాథ స్వామి పూజాదికులు



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),సెప్టెంబర్16:** లక్నెపల్లి గ్రామం నర్సంపేట మండలంలో గణపతి మండపము గంగపుత్ర కులస్థుల వద్ద గణపతి నవరాత్రి ఉత్సవాలు పూర్తి చేసుకొని అర్చకులు రంగనాథ స్వామి మహిళలతో చివరి రోజున లక్ష్మీ కుంకుమార్చన, వినాయక అష్టోత్తరపూజలు భక్తులచే చేయించారు.అనంతరం మహా అన్నప్రసద వితరణలో అధిక సంఖ్యలో పాల్గొన్నారు.చిన్నారులు పిల్లలు ఆటా పాట మధ్యకోలాటాలు,దాండియా నవ్వులతో ముత్తయుద్ధువలు ఒకరినొకరు నుదిట కుంకుమ బొట్టు పెట్టుకొని ఆనందోస్తాల మధ్య సాగింది.విపత్తులు రాకుండా మనము విశ్వ శాంతికై పూజలు పూర్తి చేసుకున్నామని,హిందూ ధర్మ పరిరక్షణ కోసం అందరూ కంకణ బద్ధులయ్యే సమయం వచ్చిందని మన ఉనికిని కాపాడుకునే అవసరం వచ్చిందని చెప్పారు.అన్న ప్రసాదం వితరణ చేసి కార్యక్రమం ముగింపు చేశారు.

## గణేష్ ఉత్సవ శోభాయాత్ర, నిమజ్జనంకు సర్వం సిద్ధం

- జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),సెప్టెంబర్16:** నిజాం చెరువులో జరిగే గణేష్ నిమజ్జనం ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్,ఎస్పీ సుధీర్ ఆర్ కేకన్,అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో తదితరులు పర్యవేక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ....జిల్లాలో రేపు జరగబోయే గణేష్ ఉత్సవ శోభాయాత్ర, నిమజ్జనం,పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు.పట్టణంలోని ప్రధాన కూడళ్ళలో ట్రాఫిక్,శాంతి భద్రతల సమస్య రాకుండా పోలీసులు ముందస్తు ప్రణాళికలతో ఉన్నారని, షెడ్యూల్ ప్రకారం గణేష్ నిమజ్జనం కార్యక్రమం పూర్తి చేయుటకు సిబ్బంది అందరూ వారికి కేటాయించిన విధులను నిర్వహించాలని ఆదేశించారు.చెరువు వద్ద గజఈత గాళ్లను,లైఫ్ జాకెట్లు,బోట్లు సిద్ధంగా ఉంచామన్నారు,మున్సిపల్ పరిధి,గ్రామాలలో సూచించిన చెరువులలో మాత్రమే నిమజ్జనం చేయాలన్నారు.పోలీస్,మున్సిపల్, రెవెన్యూ, పంచాయతీరాజ్,విద్యుత్ తదితర శాఖలు కలిసి సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఎస్ఈ నరేష్,డీఎస్పీ తిరుపతి,జిల్లా మత్స్యశాఖ అధికారి వీరన్న, మున్సిపల్ కమిషనర్ రవీందర్,మున్సిపల్ డిఈ ఉపేందర్,స్థానిక తహసిల్దార్ భగవాన్ రెడ్డి,విద్యుత్ డిఈ విజయ్,సంబంధిత అధికారులు ఉన్నారు.



## చైతన్య యాత్ర గోడ పత్రికలు ఆవిష్కరణ చేసిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు), సెప్టెంబర్16:** 33 జిల్లాల తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చైతన్య యాత్ర లో భాగంగా హనుమకొండ చేరుకున్న సందర్భంగా ఈ రోజు బాలసముద్రం జయశంకర్ పార్క్ లో సంఘీభావం తెలిపిన వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యుడు నాయిని రాజేందర్ రెడ్డి.చైతన్య యాత్ర గోడ పత్రిక ఆవిష్కరణ చేసి, ప్రో జయశంకర్ గారి విగ్రహానికి పూలమాల వేసి నివాళీలు అర్పించారు.ఉద్యమ కారులకు గత పాలకుల చేతిలో అన్యాయం జరిగిన తరుణంలో ప్రజా ప్రభుత్వం న్యాయం చేస్తుందని, ఎన్నికల హామీల్లో పొందుపరిచిన ఉద్యకారుల అంశం నూరుశాతం అమలు చేస్తామని అన్నారు.ఉద్యకారులకు తొలుత గుర్తింపు కార్డులు కల్పించే విషయం పట్ల ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుని వెళతామని ఎమ్మెల్యే పేర్కొన్నారు.మన ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి 18గంటలు నిర్విరామంగా కృషి చేస్తూ ఊబిలో ఉన్న రాష్ట్రాన్ని ఇటు రాష్ట్ర ఖజానా అమలు కోసం సంక్షేమ పథకాల అమలలో మా మంత్రివర్గం అంత కూడా చిత్తశుద్ధితో పనిచేస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు,ఉద్యకారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## జంగాల బజార్ రాజా గణపతికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ)సెప్టెంబర్16:** తొర్రూర్ మున్సిపాలిటీ పట్టణ కేంద్రంలో సోమవారం అల్లం అర్జున్ రాజు ఆధ్వర్యంలో జంగాల బజార్ రాజా గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా చివరి రోజు నిమజ్జనం సందర్భంగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పాల్గొన్నారు. అనంతరం వినాయకుని పూజ కార్యక్రమంలో పాల్గొని జంగాల బజార్ రాజా గణపతి టీంని అభినందించారు. ఈ సందర్భంగా పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ..వినాయకుని ఆశీస్సులు అందరి మీద ఉండాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో జంగాల బజార్ టీం సభ్యులు,రాజా గణపతి కమిటీ అధ్యక్షుడు అల్లం జంప తదితరులు పాల్గొన్నారు.



# పార్క్ బజార్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణపతి నిమజ్జనం



- టీం సభ్యులకు సన్మాన కార్యక్రమం
- శ్రీ రామాంజనేయ దళ్ సంస్థ అధ్యక్షుడు,ఎన్ బీబీజేర్పీస్ నేషనల్ జనరల్ సెక్రెటరీ పత్తి లక్ష్మణ్

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),సెప్టెంబర్16:** తొర్రూర్ మున్సిపాలిటీ కేంద్రంలో సోమవారం గణపతి నవరాత్రి ఉత్సవంలో భాగంగా చివరి రోజు నిమజ్జనం సందర్భంగా పార్క్ బజార్ యూత్ అసోసియేషన్ టీం సభ్యులకు శ్రీరామాంజనేయ దళ్ సంస్థ అధ్యక్షుడు, ఎన్ బీబీజేర్పీస్ నేషనల్ జనరల్ సెక్రెటరీ పత్తి లక్ష్మణ్ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించి సన్మానం చేశారు.పత్తి లక్ష్మణ్ ఆహ్వానం మేరకు నేషనల్ బేడ (బుడగ) జంగం రిజర్వేషన్ పోరాట సమాఖ్య సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు పస్తం సైదులు పాల్గొన్నారు. ఈ సంధ్భంగా ఎన్ బీబీజేర్పీస్ వ్యవస్థాపక అధ్యక్షులు పస్తం సైదులు మాట్లాడుతూ....యువత ముందుకు కదిలి దైవభక్తితో ప్రతి సంవత్సరం ఇలాగనే పూజా కార్యక్రమం నిర్వహించాలని కోరారు.అనంతరం పత్తి లక్ష్మణ్ మాట్లాడుతూ..ఐక్యమత్యమే మహాబలం యువతలో దైవ భక్తి పెరగాలని కోరారు.ఇలాగనే ప్రతి సంవత్సరం గణపతి నవరాత్రులు పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించాలని యువతని కోరారు.ఈ కార్యక్రమంలో కుల పెద్దమనిషి పస్తం హుస్సేన్, మహబూబాద్ జిల్లా సలహాదారుడు పేర్ల శ్రీనాథ్, కన్నుగురి వెంకన్న,పార్క్ బజార్ యూత్ అసోసియేషన్ టీం సభ్యులు,తొలి అక్షరం తెలుగు దినపత్రిక ప్రతినిధి పస్తం సాంబ తదితరులు పాల్గొన్నారు.



# త్వరలోనే పట్టాలెక్కనున్న 'ధూమ్ 4'

## కీలక పాత్రలో కనిపించనున్న సూర్య



బాలీవుడ్‌లో తెరకెక్కిన హెయిస్ట్ యాక్షన్ ఫిల్మ్‌లో 'ధూమ్' కు విశేష ఆదరణ ఉంది. 2004లో తెరకెక్కిన ఈ చిత్రానికి ఇప్పటికే పలు సీక్వెల్స్ వచ్చాయి. బాక్సాఫీస్ వద్ద అవన్నీ సూపర్ హిట్స్ అందుకున్నాయి. ఈ ఫ్రాంఛైజీలోనే త్వరలో 'ధూమ్ 4' పట్టాలెక్కనున్నట్లు తెలుస్తోంది. చిత్ర నిర్మాణసంస్థ యశ్ రాజ్ ఫిల్మ్స్ ఈమేరకు సన్నాహాలు చేస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. 'ధూమ్, పార్ట్ 2, 3'లకు కథను అందించిన ఆదిత్య చోప్రానే 'ధూమ్ 4'కీ వర్క్ చేస్తున్నారని.. ప్రస్తుతం ఉన్న ట్రెండ్‌కు అనుగుణంగా భారీస్థాయిలో దీనిని సిద్ధం చేసేందుకు నిర్మాతలు ప్రయత్నిస్తున్నారని తెలుస్తోంది. ఇదిలాఉండగా, ఈ చిత్రంలో కోలీవుడ్ నటుడు సూర్య కీలక పాత్రలో కనిపించనున్నట్లు సమాచారం. సినిమాలో ముఖ్యమైన ప్రతి నాయకుడి పాత్రలో సూర్య నటించనున్నారని.. ఈవిషయంపై చిత్రబృందం ఇప్పటికే ఆయన్ని సంప్రదించినట్లు వార్తలు వస్తున్నాయి. ఈ రోల్‌లో యాక్ట్ చేసేందుకు ఆయన ఆసక్తి చూపారని టాక్. దీనిపై పలువురు సినీప్రియులు ఆనందం వ్యక్తంచేస్తున్నారు. సూర్య యాక్ట్ చేస్తే మరో స్థాయిలో ఉంటుందని వారు భావిస్తున్నారు. మరి కొంతమంది మాత్రం అధికారిక ప్రకటన కోసం వేచి చూస్తున్నామని అంటున్నారు. నెగటివ్ షేడ్స్ ఉన్న పాత్రల్లో యాక్ట్ చేయడం సూర్యకు కొత్త ఏమీ కాదు. ఆయన ఇప్పటికే '24', 'విక్రమ్' చిత్రాల్లో అలాంటి రోల్స్ పోషించారు. 2022లో వచ్చిన 'విక్రమ్' చిత్రంలో రోలెక్స్‌గా కనిపించి అందర్నీ ఆశ్చర్యపరిచారు. మాదక ద్రవ్యాల ముఠాకు నాయకుడిగా ఆయన నటన అందర్నీ కట్టిపడేసింది. రోలెక్స్ పాత్ర కనిపించేది కేవలం కొన్ని నిమిషాలే అయినప్పటికీ.. సినిమాకే హైలైట్‌గా నిలిచింది.




# వైవిధ్యమైన కథతో గొర్రె పురాణం


వైవిధ్యమైన కథలతో ప్రేక్షకులను అలరిస్తున్న నటుడు సుహాస్ (ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'గొర్రె పురాణం' బాబీ దర్శకుడు. సెప్టెంబర్ 20న ఈచిత్రం విడుదల కానుంది. ఈ నేపథ్యంలోనే తాజాగా సినిమా ట్రైలర్‌ను చిత్రబృందం విడుదల చేసింది. ఒక గ్రామంలోని రెండు వర్గాల మధ్య ఒక గొర్రె వల్ల గొడవలు మొదలు కావడం.. దానిపై కేసు పెట్టడం వంటి అంశాలతో ట్రైలర్ ఆద్యంతం ఆకట్టుకునేలా సాగింది. విలక్షణమైన పాత్రలతో తనకంటూ నటుడిగా ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటున్నాడు హీరో సుహాస్. గత నెల 'ప్రసన్నవదనం' అంటూ ప్రేక్షకుల ముందుకు వచ్చిన మంచి విజయాన్ని అందుకున్న ఈ కుర్ర హీరో మరో సినిమాను విడుదలకు సిద్ధం చేశాడు. ఆయన ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం గొర్రెపురాణం సినిమాకు బాబీ దర్శకత్వం వహిస్తుండగా.. ఫోకల్ సినిమాస్ బ్యానర్‌పై ప్రవీణ్ రెడ్డి సినిమాను నిర్మిస్తున్నాడు. విడుదలకు ఇంకా నాలుగు రోజులే ఉండడంతో ట్రైలర్‌ను వదిలింది చిత్రయూనిట్. ఈ ట్రైలర్ చూస్తుంటే.. ఒక గొర్రె చేసిన పని వలన రెండు మతాలకు చెందిన ప్రజలు గొడవపడుతున్నట్లు ట్రైలర్ చూస్తే తెలుస్తుంది. అయితే అసలు గొర్రెకు హిందు, ముస్లింలకు మధ్య గొడవ ఏంటి.. రెండు మతాలకు చెందిన ఆ ఊరి ప్రజలు అసలు గొర్రెను ఎందుకు చంపాలి అనుకుంటారు. సుహాస్ జైలులో ఎందుకు ఉంటాడు. గొర్రెకు సుహాస్‌కు సంబంధం ఏంటి అనేది తెలియాలంటే ఈ సినిమా సినిమా చూడాల్సిందే.

# ప్రేమకు బ్రేకప్ చెప్పేశా

ఈ మధ్యకాలంలో ఇష్టపడిన వ్యక్తితో ప్రేమ, కొంతకాలానికి బ్రేకప్ సినీ సెలబ్రిటీల విషయంలోనూ ఇలాంటివి చూస్తూనే ఉంటాం. తాజాగా 'సీతారామం' ఫేం మృణాల్ ఠాకుర్‌కు కూడా బ్రేకప్ అయిందట. ఏడు నెలల క్రితం బ్రేకప్ జరిగిన విషయాన్ని తాజాగా రివీల్ చేసింది. ఇటీవల ఆమె ఓ పాడ్ కాస్ట్‌లో మాట్లాడుతూ తన లవ్ స్టోరీస్ గురించి చెప్పింది. ఒక వ్యక్తి జీవితంలోకి సరైన వ్యక్తి భాగస్వామిగా రావడానికి కాస్త సమయం పడుతుంది. ఈలోపు జీవితంలోకి వచ్చివెళ్లేవాళ్లు చాలామంది ఉంటారు. ఫైనల్‌గా మనకు ఎవరు సూట్ అవుతారనేది మనకే తెలుస్తుంది. ఆ విషయంలో పక్కాగా క్లారిటీ ఉండాలి. నేను గతంలో ఓ వ్యక్తితో రిలేషన్‌లో ఉన్నా. కానీ నటితో డేటింగ్ అతడికి ఎందుకో ఇష్టం లేదు. పద్ధతి గల కుటుంబం నుంచి వచ్చానని చెప్పాడు. ఆ మాట నాకు నచ్చలేదు. దీంతో బ్రేకప్ చెప్పేసుకున్నాం. ఏడు నెలల క్రితమే నాకు బ్రేకప్ అయింది. అయితే నన్ను చేసుకునేవాడికి లుక్స్ లేకపోయినా పర్లేదు కానీ మంచి మనిషి అయ్యుండాలి' అని మృణాల్ ఠాకుర్ చెప్పుకొచ్చింది. ఇప్పటివరకు తన జీవితంలో బ్రేకప్స్ జరిగాయి కానీ మరీ బాధ పడిపోయేంతలా ఏం కాలేదని మృణాల్ చెప్పింది. మ్యూచ్‌వల్ అండర్‌స్టాండింగ్ తోనే విడిపోయామని పేర్కొంది. హిందీ సీరియళ్లతో కెరీర్ ప్రారంభించిన మృణాల్ 'సీతారామం' తెలుగులో బ్లాక్ బస్టర్ ఎంట్రీ ఇచ్చింది. 'హాయ్ నాన్న', 'ఫ్యామిలీస్టార్' తదితర చిత్రాలతో గుర్తింపు తెచ్చుకుంది. ప్రస్తుతం హిందీ చిత్రాలతో బిజీగా ఉంది.



# రామ్ చరణ్.. బీస్ట్ మోడ్ ఆన్..



గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, తన తదుపరి సినిమా కోసం సిద్ధమవుతున్న విషయం తెలిసిందే. ఈ చిత్రానికి బుచ్చిబాబు సానా దర్శకత్వం వహిస్తున్నారు. భారీ బడ్జెట్‌తో తెరకెక్కనున్న ఈ ప్రాజెక్టును కిలారు వెంకట సతీష్ నిర్మించనుండగా, సుకుమార్ రైటింగ్స్ కూడా నిర్మాణంలో భాగమవుతోంది. ఈ ప్రాజెక్ట్ సెట్స్ పైకి రాక ముందు నుంచే భారీ అంచనాలను రేకెత్తిస్తోంది. బుచ్చిబాబు RC16 కోసం ప్రత్యేకంగా ఉత్తరాంధ్ర నేపథ్యంలో స్పోర్ట్స్ డ్రామా అంశాలతో కథ రాసారని టాక్. రామ్ చరణ్ ఈ సినిమాలో పూర్తిగా కొత్త లుక్‌లో కనిపించబోతున్నారు. ఇప్పటికే మేకోవర్ కోసం సన్నాహాలు ప్రారంభమైనట్టు తెలుస్తోంది. రామ్ చరణ్ తన పాత్ర కోసం నేటివిటీ టచ్ ఉన్న మాండలికంలో మాట్లాడతారని సమాచారం. ఇది చరణ్ నటనకు మరో సవాల్‌గా ఉండబోతుందని అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

RC16 కోసం చరణ్ శారీరకంగా మార్పు కోసం కసరత్తులు మొదలుపెట్టారు. ప్రత్యేకమైన ఫిజికల్ ఫిట్నెస్ తో మేకోవర్ అవ్వాల్సి ఉంది. రామ్ చరణ్ తన ఫిట్నెస్ కోచ్ శివోహంతో ఉన్న ఫొటోను పోస్ట్ చేశాడు. ఇందులో ఆయన కొత్త లుక్ కోసం చేసిన హార్డ్ వర్క్ స్పష్టంగా కనిపిస్తోంది. "బీస్ట్ మోడ్ ఆన్" అని చరణ్ ఈ ఫోటోకి క్యాప్షన్ ఇచ్చారు. సినిమా ప్రారంభానికి ముందే ఈ లుక్ పై చర్చలు మొదలయ్యాయి, ఇది అభిమానుల్లో మరింత అంచనాలను పెంచుతోంది. ఇక సినిమాలో జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తుండగా, ఏ.ఆర్. రెహమాన్ చాలా కాలం అనంతరం ఈ సినిమాతో తెలుగులో రీ ఎంట్రీ ఇచ్చారు. ఇప్పటికే మూడు పాటలను కంపోజ్ చేసినట్టు తెలుస్తోంది.

సినిమాలో రెహమాన్ నుంచి వచ్చే బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ కూడా మరో హైలైట్ కానుందనే చర్చ మొదలైంది. ప్రత్యేకంగా, ఈ సినిమా రామ్ చరణ్ కెరీర్‌లో ఉత్తమమైన సినిమా అవుతుందనే టాక్ పరిశ్రమలో ఉంది. అంతేకాకుండా, బుచ్చిబాబు సానా దర్శకత్వం, కథాపరంగా ఆయన రాసిన డైలాగ్స్ ఈ సినిమాను మరింత స్పెషల్‌గా మార్చనున్నాయని విశ్లేషకులు భావిస్తున్నారు. చరణ్ ఇందులో పంచ్ డైలాగ్స్ తో పాటు కొంత కామెడీ టైమింగ్ కూడా చూపించబోతున్నారని సమాచారం. మొత్తానికి, %=జ%16 చిత్రం రామ్ చరణ్ కెరీర్‌లో మరో కీలక ఘట్టంగా నిలవనుందని ఇండస్ట్రీలో పెద్ద ఎత్తున చర్చించుకుంటున్నారు